# తెలుగురాష్ట్రం

APTEL/2016/66202

తెలుగు దినపత్రిక

అమలాపురం | సంపుటి : 10 సంచిక : 76 | ఎడిటర్ : ఎ. రాజశేఖర్ | బుధవారం 07 మే 2025 | పేజీలు 8 వెల : 5/-

published : Amalapuram Vol:10 Issue : 76 07-05-2025 Editor : A.RAJASEKHAR Pages : 8 Rs: 5/-


## నేడు, రేపు తిరుపతి జిల్లాలో లోకేష్ పర్యటన



**అమరావతి మే 06 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ మే 7, 8 తేదీలలో రెండు రోజుల పాటు తిరుపతి జిల్లాలో పర్యటించనున్నారు. లోకేష్ పర్యటన వివరాలను ఆయన కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. మే 7వ తేదీ బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు రేణిగుంట విమానాశ్రయానికి లోకేష్ చేరుకుంటారు. సాయంత్రం 5 గంటలకు సత్యవేడులోని విఎంకే కళ్యాణ మండపానికి చేరుకుంటారు. 5.30కు సత్యవేడు నియోజకవర్గంలో ఉత్తమ కార్యకర్తలతో లోకేష్ సమావేశం అవుతారు. 6.30కు సత్యవేడు నియోజకవర్గం కార్యకర్తలతో సమావేశం అవుతారు. 8వ తేదీ గురువారం ఉదయం 11 గంటలకు శ్రీ సిటీకి చేరుకుంటారు. ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకూ శ్రీ సిటీలో ఎల్జీ ఎలక్ట్రానిక్స్ కంపెనీ భూమి పూజ కార్యక్రమంలో లోకేష్ పాల్గొంటారు.



## భద్రతపై ప్రధాని మోదీ

# ఉన్నతస్థాయి సమీక్ష..

**అజిత్ దోవల్‌తో భేటీ**

**ప్రధాని మోదీ, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ మధ్య 48 గంటల్లో రెండుసార్లు భేటీ**

**పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో ప్రస్తుత భద్రతా పరిస్థితులపై చర్చ**

**మే 7న దేశవ్యాప్తంగా 259 ప్రాంతాల్లో మాక్‌డ్రిల్ నిర్వహణకు కేంద్ర హోంశాఖ ఆదేశం**

**న్యూఢిల్లీ మే 06 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**


పహల్గామ్ ఉగ్రవాద దాడి అనంతరం నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో, దేశ భద్రతాంశాలపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రత్యేక దృష్టి సారించారు. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోవల్‌తో నేడు సమావేశమై తాజా పరిణామాలపై చర్చించారు. కేవలం 48 గంటల వ్యవధిలో వీరిద్దరూ భేటీ కావడం ఇది రెండోసారి కావడం గమనార్హం. ఈ చర్చలు దేశ భద్రతకు ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను స్పష్టం చేస్తున్నాయి. పహల్గామ్ దాడికి ప్రతిస్పందనగా భారత్ కఠిన చర్యలు తీసుకుంటుందన్న సంకేతాల మధ్య

ఈ సమావేశాలు

- తరువాయి 2లో..

# రెండు దేశాలు సంయమనం పాటించాలి

## ఇండియా, పాక్ వార్... - ఐక్యరాజ్యసమితి కీలక ప్రకటన..!






**న్యూఢిల్లీ మే 06 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

భారత్-పాక్ ఉద్రిక్తతలపై ఐక్యరాజ్యసమితి కీలక ప్రకటన చేసింది.. ఉద్రిక్తతలు తీవ్ర స్థాయికి చేరడం బాధాకరమని ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెర్రెస్ వెల్లడించారు.. రెండు దేశాలు సంయమనం పాటించాలని ఆయన కోరారు.. పహల్గామ్ దాడి తర్వాత భావోద్వేగాలను తాము అర్థం చేసుకోగలమని, పొరపాట్లు చేయొద్దని.. దీనికి సైనిక చర్య పరిష్కారం కాదని తెలిపారు.. ఉద్రిక్తతలు నివారించే ఏ చర్యకైనా తాము సహకరిస్తామని

- తరువాయి 2లో..

# పూర్తి సహకారం అందిస్తాం..

- ప్రధాని మోదీకి ఖతార్ అమీర్ షేక్ తమీమ్ హామీ
- పహల్గామ్‌లో ఉగ్రదాడి... ఖతార్ అమీర్ షేక్ తమీమ్ నుంచి ప్రధాని మోదీకి ఫోన్
- బాధిత కుటుంబాలకు ఖతార్ అమీర్ ప్రగాఢ సంతాపం
- ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ
- దాడి సూత్రధారులను చట్టం ముందు నిలబెట్టడంలో పూర్తి సహాయం

**న్యూఢిల్లీ మే 06 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఇటీవల జరిగిన ఉగ్రదాడి ఘటనపై ఖతార్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ఈ క్లిష్ట సమయంలో భారత ప్రజలకు తమ పూర్తి సంఘీభావం తెలుపుతున్నట్లు ఖతార్ అమీర్ షేక్ తమీమ్ బిన్ హమద్ అల్-థానీ స్పష్టం చేశారు. మంగళవారం ఆయన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో ఫోన్ ద్వారా సంభాషించి, ఈ మేరకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రధాని నరేంద్ర మోదీ, ఖతార్ అమీర్ షేక్ తమీమ్ బిన

హమద్ అల్-థానీ

- తరువాయి 2లో..



## దేవాదాయ శాఖలో ఉద్యోగాల భర్తీకి

# సీఎం చంద్రబాబు గ్రీన్ సిగ్నల్



**అమరావతి మే 06 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**


దేవాదాయ శాఖలో 137 ఉద్యోగాల భర్తీకి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆమోదం తెలిపారు. డిప్యూటీ కమిషనర్ సహా గ్రేడ్ 1, గ్రేడ్ 3 ఈవో పోస్టుల ఖాళీలను భర్తీ చేయాలని పేర్కొన్నారు. ఇక, మరో 200 వైదిక సిబ్బంది కొలువుల నియామకాలకు సైతం అంగీకారం లభించింది. కొత్తగా 16 ఆలయాల్లో

- తరువాయి 2లో..

## సింహాచలం ఘటనలో...

# ఏడుగురు అధికారులపై వేటు..

- సింహాచలం ఆలయంలో గోడ కూలి ఏడుగురు మృతి
- ఈ ఘటనపై ప్రభుత్వ చర్యలు
- త్రిసభ్య కమిటీ నివేదిక ఆధారంగా బాధ్యుల గుర్తింపు
- దేవాదాయ, పర్యాటక శాఖలకు చెందిన 7 అధికారుల సస్పెన్షన్
- కాంట్రాక్టర్ ను బ్లాక్ లిస్ట్ లో పెట్టాలని ఆదేశం



**సింహాచలం మే 06 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన సింహాచలం వరాహ

- తరువాయి 2లో..



# బేబీ కిట్ పథకం ప్రారంభం

**అమరావతి మే 06 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

: వైసిపి ప్రభుత్వం నిలిపివేసిన బేబీ కిట్ పథకాన్ని టిడిపి కూటమీ ప్రభుత్వం పునరుద్ధరించింది. నవజాత శిశువుల ఆరోగ్యం కోసం 11 వస్తువులతో కూడిన బేబీ కిట్ను అప్పటి టిడిపి ప్రభుత్వం పంపిణీ చేసేది. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆ పథకాన్ని నిలిపివేయగా.. తాజాగా కూటమి ప్రభుత్వం పునరుద్ధరించింది.

## రాష్ట్ర పర్యాటక రంగంలో 20 శాతం వృద్ధి

# లక్ష్యంగా అడుగులు

**సీఎం దిశానిర్దేశం మేరకు వార్షిక, త్రైమాసిక కార్యాచరణ ప్రణాళికలు**

**వ్యూహాత్మక ప్రణాళికతో ముందుకు వెళ్లి పర్యాటక ప్రగతి సాధిస్తాం**

**:రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్**

**అమరావతి మే 06 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**



ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దిశానిర్దేశం మేరకు రాష్ట్ర పర్యాటక రంగంలో 20% వృద్ధి సాధించేందుకు అహర్నిశలు శ్రమిస్తామని మంత్రి కందుల దుర్గేష్ మంగళవారం ఒక ప్రకటనలో వెల్లడించారు.సీఎం అధ్యక్షతన సచివాలయంలో జరిగిన పర్యాటక రంగ సమీక్షా సమావేశంలో పర్యాటక రంగం మరింత అభివృద్ధి చెందేలా, అందరినీ ఆకర్షించేలా ఏడాది పొడవునా కార్యక్రమాలు నిర్వహించాలన్న సీఎం సలహాలు సూచనల మేరకు వార్షిక, త్రైమాసిక కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి సమర్థవంతంగా అమలు చేస్తామన్నారు. ప్రత్యేకించి టూరిజం ఫెస్టివల్ క్యాలెండర్, నైట్ సఫారీ, డాల్ఫిన్ షోలు, 150 అరకు కాఫీ స్టాల్స్, ఎక్స్ పీరియన్స్ సెంటర్స్

- తరువాయి 2లో..



# ప్రకాశంలో స్వల్ప భూకంపం

**కురిచేడు (ప్రకాశం) : మే 06 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ప్రకాశం జిల్లా కురిచేడు మండలం బోధనంపాడు గ్రామంలో మంగళవారం రెండు సెకన్లపాటు స్వల్పంగా భూమి కంపించింది. పొదిలి, కొత్తూరు పరిసరాల్లో ఈ భూప్రకంపనలు నమోదైనట్లు ఎర్త్‌క్వేక్ ట్రాకర్ పేర్కొంది. ఆకస్మికంగా భూమి కంపించడంతో ప్రజలు భయంతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. ఇదే తరహా ప్రకంపనలు నిన్న తెలంగాణలోని కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల్లోనూ సంభవించాయి. గత డిసెంబర్, ఈ ఏడాది జనవరిలోనూ ఈ ప్రాంతాల్లో ఇలాంటి సంఘటనలు నమోదయ్యాయి.

## మెగా డీఎస్సీపై

# మంత్రి లోకేశ్ కీలక ఆదేశాలు

**అమరావతి మే 06 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యా రంగాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడానికి రాష్ట్ర విద్యా మరియు ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ కీలక చర్యలు చేపట్టారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యా వ్యవస్థ పనితీరును మెరుగుపర్చేందుకు ఉండవల్లిలో తన నివాసంలో విద్యాశాఖ ఉన్నతాధికారులతో సుమారు మూడు గంటల పాటు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో పాఠశాల స్థాయి నుంచి ఉన్నత విద్య వరకు పలు అంశాలపై చర్చించారని సమాచారం.

**జూన్ 6వ తేదీ నుంచి ప్రారంభం కానున్న మెగా డీఎస్సీ పరీక్షల నిర్వహణ**

జూన్ 6వ తేదీ నుంచి ప్రారంభం కానున్న మెగా డీఎస్సీ పరీక్షల నిర్వహణలో ఎలాంటి లోపాలు ఉండకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని మంత్రి లోకేశ్ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా పరీక్షా కేంద్రాల్లో కంప్యూటర్లు, ఇంటర్నెట్, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలను సమర్థవంతంగా ఏర్పాటు చేయాలని, టీసీఎస్ అయాన్ కేంద్రాలలో

- తరువాయి 2లో..

తెలుగురాష్ట్రం
దినపత్రిక

# సంపాదకీయం

## మానవీయ మతగురువు

నేను ఒకసారైనా పోప్ ఫ్రాన్సిస్‌ని కలిసి ఉండాల్సింది. ఆయన విషయంలో తప్ప, ఇతర ప్రముఖుల గురించి ఎప్పుడూ ఇలా అనుకోలేదు. పోప్ ముఖంలో ఎప్పుడూ కరుణ, ఆప్యాయత, ఆనందం ఉట్టిపడుతూ ఉండేవి. ఆయన నవ్వుతూ ఉండేవారు. నవ్విన ప్రతిసారీ ఆ కళ్లు వెలుగులు ప్రసరించేవి. అది పెదవుల మీద చిందే మామూలు మందహాసం కాదు. గుండె లోతుల్లోంచి వచ్చినట్లుంటుంది. సహజమైనది. చిన్నారుల పట్ల ఆయన ఎంతో వాత్సల్యం ప్రదర్శించేవారు. అందులోనూ నిజాయతీ కనిపించేది. పోప్ మరణం తర్వాత నేను ఆయన గురించి తెలియని ఎన్నో విషయాలు తెలుసుకున్నాను. వాటితోనే నాకాయన ఎంతో ప్రేమాస్పదుడు అయ్యారు.

క్యాథలిక్ చరిత్రలో పరమ పూజ్యుడిగా గుర్తింపు పొందిన సెయింట్ ఫ్రాన్సిస్ పేరును పోప్ తన 'పాపల్ నేమ్'గా స్వీకరించారు. ఆ ఇటాలియన్ మార్మికుడి మాదిరిగానే పోప్ అతి నిరాడంబరంగా జీవించారు. పోప్ అధికారిక నివాసమైన వ్యాటికన్ ప్యాలెస్‌ను (దీన్నే గ్రాండ్ పాపల్ హోమ్ అంటారు) కాదని అక్కడి అతిథి గృహంలోని ఓ చిన్న రెండు గదుల అపార్టుమెంటులో ఉన్నారు. ఆయన ఎంత సాదాసీదాగా ఉండేవారంటే, తను వేసుకునే బ్రౌన్ కలర్ షఉస్ బాగా నలిగిపోయి ఉండేవి. గార్డులతో కలిసి బ్రేక్‌ఫాస్ట్ చేయడం ఆయనకు పరిపాటి. కార్మికులు తినే క్యాంటిన్‌లోనే తరచూ భోజనం చేసేవారు.

ప్రీస్ట్ కావటానికి ముందు బ్యూనస్ ఎయిర్స్ (అర్జెంటీనా)లో ఫ్రాన్సిస్ ఒక బౌన్సర్ ఉద్యోగం చేశాడంటే నమ్మగలరా? ఇతర ప్రీస్టుల కంటే భిన్నంగా ఉండటా నికి బహుశా అదొక కారణం అయ్యుంటుంది. పేదల పక్షం ఉండటమే ఈ పోప్ తత్వం. వారి కళ్లలో ఆయనకు చర్చి కనబడేది. కాబట్టే ఆయన్ను మురికివాడల బిషప్పు అని పిలుచుకునేవారు.

2023 అక్టోబరులో ఇజ్రాయెల్%-%హమాస్ యుద్ధం మొదలైనప్పటి ఉదంతమిది: గాజాలో హోలీ ఫెయిత్ చర్చి ఉంది. ఆ ఏకైక క్యాథలిక్ చర్చిలోనే క్రైస్తవులు, ముస్లిములు తల దాచుకున్నారు. వారి కోసం ప్రార్థించడానికి, వారికి ఊరడింపుగా ఉండటానికి పోప్ రాత్రి సమయాల్లో వాటికన్ నుంచి ఫోన్ చేసేవారు. ప్రపంచానికి తెలియని ఇలాంటి ఎన్నో అద్భుతమైన పనులు ఆయన చేశారు. వాటిలో ఇదొకటి. ఎలాంటి ప్రచార ఆర్భాటం లేకుండా తాను అనుకున్నది చేయడం సెయింట్ ఫ్రాన్సిస్ స్వభావం. అలా ఉండటానికే పోప్ ఫ్రాన్సిస్ కూడా ఇష్టపడేవారు. ఈ విషయాలు తెలిసిన ఆయన సన్నిహితులు సైతం వాటిని అందరి దృష్టికీ తెచ్చేందుకు ప్రయత్నించకపోవడం నాకు ఆశ్చర్యం కలిగించింది.

స్వలింగ సంపర్కం పట్ల క్యాథలిక్ చర్చి వైఖరి కఠినంగా ఉంటుంది. ఈ కాఠిన్యాన్ని సడలించిన మొట్ట మొదటి పోప్... ఫ్రాన్సిస్సే! తన విమర్శకులను ఉద్దేశించి, మంచో చెడో "తీర్పు చెప్పడానికి నేనెవరిని?" అని ప్రశ్నించారు. విడాకులు తీసుకున్నవారు, పునర్వివాహం చేసుకున్నవారు 'సాక్రమెంటు' స్వీకరించడంలో తప్పు లేదని చెప్పిన మొదటి పోప్ కూడా ఆయనే. నలుగురు మితవాద కార్డినల్స్ బాహాటంగా వ్యతిరేకించినప్పటికీ పోప్ తన అభిమతం మార్చుకోలేదు.

గర్భనిరోధం, గర్భస్రావం, స్వలింగ వివాహాలు, ట్రాన్స్‌జెండర్లకు గుర్తింపు వంటి అంశాల్లో ఆయన సంప్రదాయానికి లోబడి వ్యవహరించారు. ఏదేమైనా, ఆనవాయితీలను అధిగమించి నూతన భావనలు ప్రవేశపెట్టడాన్నే ఆయన ఇష్టపడేవారు. ఎంత తిరిగినా మళ్లీ అక్కడకే వస్తాం... పోప్ ఫ్రాన్సిస్ సామాన్య జనం గురించి తపన పడేవాడు. వలసదారులు, శరణార్థుల సమస్యపై ఆయన తీసుకున్న వైఖరి దీన్ని రుజువు చేస్తుంది.

పోప్ హోదాలో తన తొలి పర్యటనకు ల్యాంపెడుజా అనే ఇటలీ ద్వీపాన్ని ఎంచుకున్నారు. ఉత్తర అమెరికా అక్రమ వలసదారు లను కలిసి వారి సమస్య పరిష్కరించడమే ఈ పర్యటన ఉద్దేశం. తాను జబ్బు పడటానికి కొన్ని వారాల ముందు కూడా, అక్రమ వలసదారులను నేరస్థులుగా పరిగణిస్తూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేపట్టిన విధానాలను పోప్ విమర్శించారు. మరే ఇతర దేశాధిపతీ ఇంతగా తెగించి ఉండడని వ్యాఖ్యానించారు.

ఇస్లాంతో అధికారికంగా చర్చ జరిపిన మొట్ట మొదటి పోప్ కూడా ఆయనే. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ)లో ఆయన బహిరంగ 'మాస్' నిర్వహించారు. అరబ్ ద్వీపకల్పంలో ఇలా చేయడం ఇదే ప్రథమం. ఈ మతాంతర సౌభ్రాతృత్వ చర్యల మీద మితవాదులు దాడి చేశారు. వారిని ఆయన అసలు పట్టించుకోలేదు. పోప్ జీవితంలో వైఫల్యాలు లేవని చెప్పలేం.

ముఖ్యంగా వాటికన్ మీద అవినీతి ఆరోపణలు వచ్చినప్పుడు ఆ వ్యవహారంలో సమర్థంగా వ్యవహరించలేక పోయారు. ఈ కేసులో కార్డినల్ ఏంజెలో బెచూ మీద ఆరోపణలు రుజువు అయ్యాయి. 2023లో జైలు శిక్ష కూడా పడింది. అంతిమంగా, పోప్ ఈ సమస్యను విస్తృత స్థాయిలో ఎదుర్కోలేక పోయారనే చెప్పాలి. ఒకటి మాత్రం వాస్తవం, ఆయన ముందున్న వారెవరూ ఆయన కంటే సమర్థులు కారు.

ఏమైనప్పటికీ, ఫ్రాన్సిస్ తన తర్వాత కూడా క్యాథలిక్ చర్చ్ తన ఆకాంక్షలకు అనుగుణంగా నడిచేలా జాగ్రత్తపడ్డారు. ఆయన వారసుడిని ఎన్నుకునే అర్హత 135 మంది కార్డినల్స్‌కు ఉంటుంది. వారిలో 108 మందిని తనే నియమించారు. అందులో యూరోపి యన్లు 53 మంది కాగా, 82 మంది ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా, నార్త్ అమెరికా, ఓసియానియా (ఆస్ట్రేలియా సహా అనేక ఇతర పసిఫిక్ దీవులు) ప్రాంతాల వారే! అంటే, ఆయన వారసుడు మరో యూరపే తరుడు అవుతాడా? అవకాశాలు అలానే ఉన్నాయి.

# ఓబుళాపురం మైనింగ్ కేసు.. సీబీఐ కోర్టు తుది తీర్పు


**గాలి జనార్దన్ రెడ్డి, బీవీ శ్రీనివాసరెడ్డి, మెఫజ్ అలీఖాన్ ఏడేళ్లు జైలుశిక్ష - గనుల శాఖ అప్పటి డైరెక్టర్ వీడీ రాజగోపాల్‌కు 11ఏళ్ల జైలుశిక్ష**



హైదరాబాద్ మే 06 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)
ఓబుళాపురం మైనింగ్ కేసులో నాంపల్లి సీబీఐ కోర్టు తుది తీర్పు వెలువరించింది. ఈ కేసులో ప్రధాన నిందితులైన గాలి జనార్దన్ రెడ్డి, బీవీ శ్రీనివాసరెడ్డి, మెఫజ్ అలీఖాన్, గనుల శాఖ అప్పటి డైరెక్టర్ వీడీ రాజగోపాల్‌ను దోషులుగా నిర్ధారిస్తూ శిక్షలు ఖరారు చేసింది. గాలి జనార్దన్‌రెడ్డి సహా నలుగురికి ఏడేళ్ల పాటు జైలు శిక్ష ఖరారు చేసింది. అలాగే, దోషులకు రూ.10వేలు చొప్పున జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది. ఓబుళాపురం మైనింగ్ కంపెనీకు రూ.2 లక్షలు జరిమానా విధించింది. ఈ కేసులో వీడీ రాజగోపాల్‌కు అదనంగా మరో నాలుగేళ్లు జైలు శిక్ష విధించింది. భూగర్భ గనుల శాఖ డైరెక్టర్‌గా ఉన్నందున అవినీతి నిరోధక చట్టం కింద ఆయనకు అదనపు శిక్షను ఖరారు చేసింది. ప్రభుత్వ అధికారిగా ఉంటూ అక్రమాలకు పాల్పడినందున మొత్తంగా 11 ఏళ్ల పాటు అతడికి జైలు శిక్ష వేసింది. ఈ కేసులో అప్పటి గనుల శాఖ మంత్రిగా ఉన్న సబితా ఇంద్రారెడ్డికి ఉపశమనం లభించింది. ఆమెతో పాటు అప్పటి పరిశ్రమల శాఖ కార్యదర్శి కృపానందంను సీబీఐ కోర్టు నిర్దోషులుగా ప్రకటించింది.

# నేటి నుంచి కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తుల స్వీకరణ

- **కార్డుల్లో మార్పులు, చేర్పులకు కూడా అనుమతి**
- **క్యూఆర్ కోడ్, ప్రభుత్వ చిహ్నంతో స్మార్ట్ కార్డుల జారీ**
- **నెల రోజుల పాటు దరఖాస్తు ప్రక్రియ... గ్రామ/వార్డు సచివాలయాల్లో దరఖాస్తు**
- **ఈ నెల 12 నుంచి వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా కూడా దరఖాస్తుల స్వీకరణ**




అమరావతి మే 06 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)
ఆంధ్రప్రదేశ్‌లో రేషన్ కార్డులు లేని వారికి కూటమి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. రేపటి (మే 7) నుంచి రాష్ట్రవ్యాప్తంగా కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులను స్వీకరించనున్నట్లు పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. దీంతో పాటు, ప్రస్తుతం ఉన్న రేషన్ కార్డులలో అవసరమైన మార్పులు, చేర్పులు చేసుకునేందుకు కూడా వీలు కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించిన వివరాల ప్రకారం, కొత్త రేషన్ కార్డుల జారీతో పాటు, ఇప్పటికే ఉన్న కార్డులలో సభ్యుల చేరిక, తొలగింపు, చిరునామా మార్పులు, కార్డుల విభజన వంటి సవరణలకు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. రేషన్ కార్డులలో మార్పుల నిమిత్తం ఇప్పటికే 3.28 లక్షల దరఖాస్తులు అందాయని, వాటిని క్షుణ్ణంగా పరిశీలించి, తగిన మార్పులు చేపట్టనున్నట్లు మంత్రి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా, ప్రభుత్వం జారీ చేయనున్న నూతన స్మార్ట్ రేషన్ కార్డుల గురించి మంత్రి వివరిస్తూ, "ఈ కార్డులు క్యూఆర్ కోడ్ సెక్యూరిటీ ఫీచర్‌తో వస్తాయి. గతంలో మాదిరిగా ప్రభుత్వాధినేతల ఫోటోలు లేకుండా, కేవలం ప్రభుత్వ అధికారిక చిహ్నంతోనే ఈ స్మార్ట్ కార్డులను జారీ చేస్తాం" అని తెలిపారు. కుటుంబ సభ్యుల పేర్లు స్పష్టంగా కనిపించేలా కార్డుల రూపకల్పన ఉంటుందని, క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా గత ఆరు నెలల రేషన్ తీసుకున్న వివరాలు తెలుసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ నెల రోజుల పాటు కొనసాగుతుందని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలియజేశారు. అర్హులైన పౌరులు తమ సమీపంలోని గ్రామ లేదా వార్డు సచివాలయాలను సందర్శించి, దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జూన్ నెల నుంచి కొత్త స్మార్ట్ కార్డుల పంపిణీ ప్రారంభమవుతుందని ఆయన వెల్లడించారు. రాష్ట్రంలో ఇప్పటికే 95 శాతం ఈ-కేవైసీ ప్రక్రియ పూర్తయిందని, ఈ-కేవైసీ పూర్తి చేసుకున్న వారు కార్డుల్లో మార్పుల కోసం కొత్తగా దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఈ నెల 12వ తేదీ నుంచి వాట్సాప్ గవర్నెన్స్ విధానం ద్వారా కూడా దరఖాస్తులు స్వీకరించనున్నట్లు మంత్రి తెలిపారు. అంతేకాకుండా, దేశంలో ఎక్కడైనా రేషన్ సరుకులు పొందేందుకు వీలు కల్పించినట్లు ఆయన గుర్తుచేశారు.

## భద్రతపై ప్రధాని మోదీ ఉన్నతస్థాయి సమీక్ష..

ప్రాధాన్యత సంతరించుకున్నాయి. మరోవైపు, అత్యవసర పరిస్థితుల్లో ప్రజలను అప్రమత్తం చేసేందుకు కేంద్ర హోంశాఖ కూడా చురుగ్గా వ్యవహరిస్తోంది. బుధవారం (మే 7న) దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో మాక్‌డ్రిల్స్ నిర్వహించాలని ఇప్పటికే ఆదేశాలు జారీ చేసింది. పౌరుల స్వీయరక్షణ, అత్యవసర సమయాల్లో స్పందించాల్సిన తీరుపై అవగాహన కల్పించడమే ఈ మాక్‌డ్రిల్స్ ప్రధాన ఉద్దేశమని హోంశాఖ వర్గాలు తెలిపాయి. అధికారులు, సివిల్ డిఫెన్స్ వార్డెన్లు, వాలంటీర్లు, హోంగార్డులు, ఎన్‌సీసీ/ఎన్ఎస్ఎస్ క్యాడెట్లు, నెహ్రూ యువ కేంద్రాల ప్రతినిధులు, పాఠశాలలు, కళాశాలల విద్యార్థులను ఈ డ్రిల్స్‌లో భాగస్వాములను చేయనున్నారు.

## రెండు దేశాలు సంయమనం పాటించాలి

చెప్పుకొచ్చారు.. పహల్గామ్ దాడిని తాను మరోసారి తీవ్రంగా ఖండిస్తున్నానని చెప్పిన ఆయన బాధితుల కుటుంబాలకు సంతాపం తెలిపారు.. నిందితులను చట్టం ముందు నిలబెట్టాలని అన్నారు..

## పూర్తి సహకారం అందిస్తాం..

మధ్య జరిగిన సంభాషణలో పహల్గామ్ ఉగ్రదాడి ప్రధానంగా చర్చకు వచ్చింది. ఈ దాడిని ఖండించిన అమీర్, ఉగ్రవాదంపై పోరాటంలో భారతదేశానికి తమ దేశం సంపూర్ణ మద్దతు ఇస్తుందని పునరుద్ఘాటించారు. దాడికి పాల్పడిన దుండగులను గుర్తించి, వారిని చట్టం ముందు నిలబెట్టేందుకు భారత్ చేసే అన్ని ప్రయత్నాలకు పూర్తి సహకారం ఉంటుందని ఆయన ప్రధాని మోదీకి హామీ ఇచ్చారు. ఈ కష్టకాలంలో ఖతార్ అమీర్ చూపిన సంఘీభావానికి, అందించిన మద్దతుకు ప్రధాని మోదీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఇరు దేశాల నేతలు తమ సంభాషణ సందర్భంగా భారత్-ఖతార్ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకోవాలన్న తమ నిబద్ధతను మరోసారి చాటుకున్నారు. ఈ ఏడాది ప్రారంభంలో ఖతార్ అమీర్ భారత పర్యటన సందర్భంగా తీసుకున్న కీలక నిర్ణయాలను త్వరితగతిన అమలు చేయాలనే సంకల్పాన్ని కూడా వారు పునరుద్ఘాటించారు.

## దేవాదాయ శాఖలో ఉద్యోగాల భర్తీకి సీఎం చంద్రబాబు గ్రీన్ సిగ్నల్

నిత్యాన్నదాన పథకం అమలు చేస్తున్నారు. దీంతో 23 ప్రధాన ఆలయాలకు మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయండి అని సీఎం సూచించారు. అయితే, ఆగమశాస్త్రం ప్రకారమే ఆలయాల అభివృద్ధి పనులు చేపట్టాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా డెవలప్మెంట్ కార్యక్రమాలు చేపట్టాలి అని సూచించారు. దేవాలయ భూముల్లో శాఖాహార హోటళ్లకు మాత్రమే అనుమతి ఇవ్వాలని తెలిపారు. దేవాదాయ శాఖపై సమీక్షలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు.

## సింహాచలం ఘటనలో... ఏడుగురు అధికారులపై వేటు..

లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ఇటీవల గోడ కూలిన ఘటనపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కఠిన చర్యలకు ఉపక్రమించింది. ఈ దుర్ఘటనపై విచారణ జరిపిన త్రిసభ్య కమిటీ సమర్పించిన నివేదిక ఆధారంగా, నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు తేలిన ఏడుగురు అధికారులను సస్పెండ్ చేసింది. అదే సమయంలో, నిర్మాణ పనులు చేపట్టిన కాంట్రాక్టర్ ను బ్లాక్‌లిస్టులో పెట్టడంతో పాటు, అతనిపై, మరో ఇద్దరు అధికారులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. సింహాచలం ఆలయ ప్రాంగణంలో గోడ కూలిపోవడంతో ఏడుగురు భక్తులు మరణించడం తెలిసిందే. దీనిపై ప్రభుత్వం తక్షణమే స్పందించి, ఘటనకు గల కారణాలను, బాధ్యులను గుర్తించేందుకు ముగ్గురు సభ్యులతో కూడిన కమిటీని నియమించింది. ఈ కమిటీ క్షుణ్ణంగా విచారణ జరిపి, ప్రభుత్వానికి తమ నివేదికను అందజేసింది. అధికారులు, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని కమిటీ తన నివేదికలో స్పష్టం చేసినట్లు సమాచారం. కమిటీ నివేదికను పరిశీలించిన ప్రభుత్వం, బాధ్యులపై తక్షణ చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో దేవాదాయ శాఖ మరియు ఆంధ్రప్రదేశ్ పర్యాటకాభివృద్ధి సంస్థ (ఏపీటీడీసీ)కు చెందిన ఏడుగురు అధికారులను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. సస్పెన్షన్‌కు గురైన వారిలో ఆలయ కార్యనిర్వహణాధికారి (ఈవో) కె. సుబ్బారావు, ఆలయ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈఈ) శ్రీనివాసరావు, ఏపీటీడీసీ ఈఈ రమణ, డిప్యూటీ ఈఈలు కె.ఎస్.ఎన్. మూర్తి, స్వామి, ఏపీటీడీసీ అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ) పి.మదన్, ఆలయం జూనియర్ ఇంజనీర్ (జేఈ) కె.బాబ్జీ ఉన్నారు. వీరితో పాటు, నిర్మాణ పనులు చేపట్టిన కాంట్రాక్టర్ ను కూడా పూర్తిగా బాధ్యుడిని చేస్తూ, అతడిని బ్లాక్‌లిస్టులో చేర్చాలని ప్రభుత్వం నిర్ణయించింది. అంతేకాకుండా, సదరు కాంట్రాక్టర్ తో పాటు, నిర్లక్ష్యానికి బాధ్యులైన ఇద్దరు అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కూడా ఉన్నతాధికారులను ఆదేశించినట్లు తెలిసింది. ఈ చర్యల ద్వారా భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు స్పష్టమవుతోంది.

## రాష్ట్ర పర్యాటక రంగంలో 20 శాతం వృద్ధి లక్ష్యంగా అడుగులు

ఏర్పాటు వంటి పలు ప్రణాళికలు రూపొందించేందుకు చర్యలు ప్రారంభించామన్నారు. రాష్ట్రంలోని అన్ని పర్యాటక ప్రదేశాల్లోనూ ఆయా ప్రాంతాల ప్రాముఖ్యతను బట్టి కార్యక్రమాలు చేపడతామన్నారు. ప్రతి నెలా పర్యాటక ప్రగతికి సంబంధించిన నివేదికను ముఖ్యమంత్రికి అందిస్తామని పేర్కొన్నారు. ఎంపీలు, ఎమ్మెల్యేల ప్రతిపాదనల మేరకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో పర్యాటక కేంద్రాలను సమగ్రంగా అభివృద్ధి చేస్తామన్నారు. ఈ విషయమై ఆయా జిల్లాల కలెక్టర్ల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి డీపీఆర్ లు అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. తద్వారా వాటిని అమలు చేసి రాష్ట్రానికి పర్యాటక శోభ తీసుకువచ్చేందుకు కృషి చేస్తామన్నారు. అంతేగాక విభిన్న పర్యాటక ప్రక్రియలను ప్రవేశపెట్టి పర్యాటకుడికి మధురానుభూతి కల్పిస్తామన్నారు.కేంద్ర పథకాల ద్వారా వచ్చే నిధులతో పర్యాటక రంగం మరింతగా అభివృద్ధి చేస్తామన్నారు. రాష్ట్రం నలుమూలలా వ్యూహాత్మక ప్రణాళికతో ముందుకు వెళ్లి పర్యాటక ప్రగతి సాధిస్తామని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. పర్యాటక రంగంలో పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వచ్చే వారికి త్వరితగతిన అనుమలు, రాయితీలు అందించి ప్రాజెక్టులు త్వరగా పట్టాలెక్కేలా చర్యలు ప్రారంభించామని మంత్రి తెలిపారు. భవానీ ఐల్యాండ్, హోప్ ఐల్యాండ్ సహా రాష్ట్రంలోని ఐల్యాండ్‌లన్నింటినీ అభివృద్ధి చేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. అంతేగాక రాష్ట్రంలో అరకు, గండికోట సహా 6 ప్రాంతాల్లో 180 టెంట్‌లతో టెంట్ సిటీస్ ఏర్పాటు చేసే చర్యలు ప్రారంభించామన్నారు. రాజమండ్రి, విజయవాడ, బెరంపార్క్, సూర్యలంకలో పర్యాటకుల కోసం త్వరలోనే హౌస్ బోట్స్‌ను అందుబాటులోకి తీసుకొస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో పర్యాటక రంగానికి చెందిన హోటళ్లు, రిసార్టులను అప్‌గ్రేడ్ చేయడమేగాక కొత్తగా మరికొన్ని హోటళ్లు, రిసార్టులను అభివృద్ధి చేయనున్నామన్నారు. పర్యాటక రంగాన్ని ఆకట్టుకునేలా మెగా ఈవెంట్స్, నేషనల్ ఫెయిర్స్,ఇంటర్నేషనల్ ఫెయిర్స్‌నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో రోప్‌వేల ఏర్పాటుకు అనుకూలంగా ఉన్న ప్రాంతాలను గుర్తించామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గిరిజన, వారసత్వ, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో 500కి పైగా హోమ్ స్టేలు గుర్తించామన్నారు. దేవాలయాల్లో అధ్యాత్మిక పర్యాటక అభివృద్ధిపై చర్యలు తీసుకుంటామని మంత్రి కందుల దుర్గేష్ ప్రకటనలో స్పష్టం చేశారు.

## మెగా డీఎస్సీపై మంత్రి లోకేశ్ కీలక ఆదేశాలు

సాంకేతిక సమస్యలు ఎదురుకాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. అభ్యర్థుల సౌకర్యం కోసం ఏర్పాటు చేసిన హెల్ప్‌లైన్ సెంటర్లు నిరంతర సేవలందించేలా చూడాలని సూచించారు.

**టెట్ సర్టిఫికెట్ల అప్‌లోడ్‌కు ప్రత్యేక ఆప్షన్**

డీఎస్సీకి టెట్ అర్హతలే అవసరమని, అభ్యర్థుల విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకుని టెట్ సర్టిఫికెట్ల అప్‌లోడ్‌కు ప్రత్యేక ఆప్షన్ అందుబాటులోకి తీసుకొచ్చామని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు. అభ్యర్థులు వెరిఫికేషన్ సమయానికి తగిన ధ్రువీకరణ పత్రాలు సమర్పిస్తే చాలు అని పేర్కొన్నారు. ఈ నిర్ణయాలతో అభ్యర్థుల్లో మరింత నమ్మకం పెరిగే అవకాశముందని అధికారులు అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో విద్యా రంగాన్ని గట్టి పునాది మీద నిలిపేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని మంత్రి హామీ ఇచ్చారు.

# నల్లమల అటవీ ప్రాంతంలోకి ఎవ్వరు వెళ్లొద్దు

## అటవీ అధికారులు

**ఉమ్మడి ప్రకాశం జిల్లా అర్ధవీడు మండలంలోని పలు ప్రాంతాల్లో గత మూడు నెలలుగా పెద్దపులి సంచరిస్తుండడంతో గ్రామ ప్రజలు తీవ్ర భయాందోళనకు లోనవుతున్నారు. అడవికి సమీపంగా ఉన్న గ్రామాల్లో పశువులను పెద్దపులి కొట్టేస్తుండటంతో పశువుల కాపరులు రాత్రివేళ బయటకు వెళ్లడానికి భయపడుతున్నారు. ఈ నేపథ్యంలో అటవీ శాఖ అధికారుల చర్యలు మొదలయ్యాయి.**



**ప్రజలు రాత్రివేళల్లో అటవీ ప్రాంతాలవైపు ఒంటరిగా వెళ్లకూడదు**

మార్కాపురం డిప్యూటీ ఫారెస్ట్ రేంజర్ ప్రసాద్ రెడ్డి ఈ విషయంపై స్పందిస్తూ, నల్లమల అటవీ ప్రాంతానికి సరిహద్దుగా ఉన్న గ్రామాల ప్రజలు రాత్రివేళల్లో అటవీ ప్రాంతాలవైపు ఒంటరిగా వెళ్లకూడదని సూచించారు. ముఖ్యంగా సాయంత్రం 5 గంటల నుంచి ఉదయం 7 గంటల వరకు అప్రమత్తంగా ఉండాలని, పశువులను ఒంటరిగా అడవిలో వదలవద్దని హెచ్చరించారు. ప్రజల రక్షణ కోసం ఫారెస్ట్ సిబ్బంది సంబంధిత ప్రాంతాల్లో గస్తీ బలగాలు మోహరించినట్లు తెలిపారు.

**పెద్దపులి సంచరిస్తున్న ప్రాంతాలు గుర్తింపు**

పెద్దపులి సంచరిస్తున్న ప్రాంతాల్లో పాదముద్రలను సేకరించి, తిరుగుతున్న దిశ, ప్రవర్తనపై అధ్యయనం చేస్తుండటాన్ని ఫారెస్ట్ అధికారులు వెల్లడించారు. పులిని బంధించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేపట్టామని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అధికారులు చెబుతున్నారు. అటవీ శాఖ సూచనలు పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చని, గ్రామస్థులు సమన్వయంతో సహకరించాలని కోరారు.

### తెలుగుదేశం సీనియర్ నాయకుడు

# పాలకొండరాయుడుకు కన్నుమూత

## రాయలసీమలో తీవ్ర విషాదం

**అన్నమయ్య జిల్లా మే 06 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

తెలుగుదేశం పార్టీకి చెందిన ప్రముఖ నాయకుడు, మాజీ ఎంపీ, రాయలసీమకు సేవలందించిన సీనియర్ రాజకీయవేత్త సుగవాసి పాలకొండరాయుడు (80) అనారోగ్య సమస్యతో కన్నుమూశారు. అన్నమయ్య జిల్లా రాయచోటికి చెందిన ఆయన, గత కొంతకాలంగా ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ బెంగళూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ, ఈరోజు తెల్లవారుజామున 3 గంటల సమయంలో తుదిశ్వాస విడిచారు. కుటుంబ సభ్యులు ఈ విషాద సమాచారాన్ని మీడియాకు వెల్లడించారు. గత రెండు రోజులుగా తీవ్ర అస్వస్థతకు గురైన పాలకొండరాయుడును మెరుగైన వైద్యం కోసం కుటుంబ సభ్యులు బెంగళూరుకు తరలించగా, వైద్యం కొనసాగుతున్నప్పటికీ పరిస్థితి విషమించి మృతి చెందారు.



**రాయచోటి నియోజకవర్గంలో అపార ప్రజాదరణ పొందిన నేత**

పాలకొండరాయుడు నాలుగు పర్యాయాలు రాయచోటి శాసనసభ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ప్రజల మద్దతుతో ఎన్నిసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ఆయన, ఒకసారి రాజంపేట లోకసభ నియోజకవర్గం నుంచి ఎంపీగా కూడా విజయం సాధించారు. రాజకీయాల్లో తన ప్రత్యేకతను చాటుకున్న ఆయన, ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు, వైఎస్ రాజశేఖర్ రెడ్డి వంటి నేతల పాలనలో కీలక భూమిక పోషించారు. తన నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసిన పాలకొండరాయుడు, రాయలసీమకు చెందిన అగ్రశ్రేణి నాయకుల్లో ఒకరిగా గుర్తింపు పొందారు.

**ప్రజలతో విడదీయరాని అనుబంధం**

పాలకొండరాయుడుకు ప్రజలతో అనుబంధం ఎంతో బలంగా ఉండేది. ఆయన సాదన, అందరితో కలిసిమెలిసి ఉండే వ్యక్తిత్వం వల్ల నియోజకవర్గ ప్రజల మనసు గెలుచుకున్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎప్పుడూ ముందుండే ఆయన, అందరికీ అందుబాటులో ఉండేవారు. రాజకీయాల్లో ఉన్నా ప్రజల సంక్షేమమే తన ధ్యేయంగా నిలిపుకున్నారు. రాయలసీమలో తాను నిలిపిన శాశ్వత గుర్తింపును ప్రజలు మరువలేరు.

**టీడీపీ శ్రేణుల్లో దిగ్భ్రాంతి**

పాలకొండరాయుడి మృతి తెలుగు దేశం పార్టీలో తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఆయన సేవలను గుర్తు చేసుకుంటూ, పలువురు పార్టీ నేతలు, కార్యకర్తలు ఆయన నివాసానికి చేరుకుని నివాళులర్పిస్తున్నారు. ఆయన మృతిపట్ల రాష్ట్ర మంత్రులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, బీసీ జనార్దన్ రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. పాలకొండరాయుడి మృతి ఆయన కుటుంబ సభ్యులతో పాటు, రాయచోటి ప్రజలకు తీరని లోటని పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

**రాజకీయ జీవితానికి పెద్ద చిరునామా**

సుదీర్ఘ రాజకీయ జీవితంలో పాలకొండరాయుడు ఎంతో మంది యువతకు ఆదర్శంగా నిలిచారు. తెలుగుదేశం పార్టీకి ఆయన చేసిన సేవలు మరపురానివి. పార్టీ బలోపేతానికి, రాయలసీమ అభివృద్ధికి ఆయన పోషించిన పాత్రను తరతరాలూ గుర్తుంచుకుంటాయి. రాజకీయ చరిత్రలో ఆయన ఒక నిలువెత్తు కిరీటం లాంటి నాయకుడిగా నిలిచారు.

# ఏపీలో అద్భుతం - మిట్ట మధ్యాహ్నం నీడ మాయం



**ఖగోళ అద్భుతం వల్ల మిట్ట మధ్యాహ్నం నీడ రెండు నిమిషాల పాటు మాయం - ఈరోజు నుంచి ఈ నెల 14వ తేదీ వరకు**

ఖగోళ అద్భుతం వల్ల ఈరోజు నుంచి ఈ నెల 14వ తేదీ వరకు మిట్ట మధ్యాహ్నం మనిషి నీడ రెండు నిమిషాల పాటు మాయమవుతుందని ఇంటర్నేషనల్ ఆస్టరాయిడ్స్ సర్చ్ క్యాంపెయిన్ (ఐఏఎస్‌సీ) జాతీయ కన్వీనర్ మేకా సుసత్యరేఖ తెలిపారు. ఈ పరిణామాన్ని జీరో షాడోగా వ్యవహరిస్తారని పేర్కొన్నారు. సాధారణంగా నీడ మనిషికి ఏదో ఒకపక్క కనిపిస్తుందని కాని ఇవాళ్టి నుంచి 14వ తేదీ వరకు మాత్రం ఏపీలోని కొన్ని ప్రాంతాల్లో సూర్యకాంతి మన మీద లంబంగా పడి నీడ మాయమవుతుందని సుసత్యరేఖ వివరించారు.

**సూర్యుని స్థానం మారుతూ :**

భూమి అక్షం 23.5 డిగ్రీలు వంపుగా ఉన్నందున సూర్యుడి చుట్టూ భ్రమణం చేసే సమయంలో సూర్యుని స్థానం ఉత్తర - దక్షిణ దిశల్లో మారుతూ ఉంటుందని సుసత్యరేఖ వెల్లడించారు. ఏటా రెండు సందర్భాల్లో కర్కాటక, మకరరేఖల మధ్య ఉన్న ప్రదేశాల్లో మధ్యాహ్నం సమయాల్లో సూర్యకిరణాలు భూమిపై సంపూర్ణ లంబంగా పడతాయని చెప్పారు. దీనివల్ల నిలువు వస్తువుల నీడ రెండు నిమిషాల వరకు పూర్తిగా మాయమవుతుందని వివరించారు. ఖగోళ శాస్త్రవేత్తలు సూర్యుని కదలిక, స్థానాన్ని అధ్యయనం చేసేందుకు జీరోషాడో ఎంతగానో ఉపకరిస్తుందని సుసత్యరేఖ తెలిపారు.

### భారత్-పాక్ ఉద్రిక్తతలపై ఐరాస భద్రతా మండలి రహస్య సమావేశం...

# పాక్‌కు చుక్కెదురు

- **పహల్గామ్ దాడి తర్వాత భారత్-పాక్ ఉద్రిక్తతలపై ఐరాస భద్రతా మండలి రహస్య సమావేశం**
- **పాకిస్థాన్ విజ్ఞప్తి మేరకు జరిగిన భేటీ... వెలువడని అధికారిక తీర్మానం**
- **లష్కరే తోయిబా ప్రమేయం, పర్యాటకుల లక్ష్యంపై పాక్‌కు సభ్యదేశాల ప్రశ్నలు**
- **ద్వైపాక్షిక పరిష్కారానికి సూచన**
- **ఐరాసలో పాక్ ప్రయత్నాలు ఫలించలేదని భారత దౌత్య వర్గాల విశ్లేషణ**



జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఇటీవల జరిగిన దారుణ ఉగ్రదాడి అనంతరం భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు తీవ్రస్థాయికి చేరిన నేపథ్యంలో, ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి ప్రత్యేకంగా సమావేశమైంది. పాకిస్థాన్ చేసిన విజ్ఞప్తి మేరకు ఈ రహస్య సమావేశం నిర్వహించినప్పటికీ, సుమారు గంటన్నర పాటు సాగిన చర్చల అనంతరం ఎలాంటి అధికారిక ప్రకటన లేదా తీర్మానం వెలువడకపోవడం గమనార్హం. ఈ భేటీలో పలు సభ్యదేశాల నుంచి పాకిస్థాన్‌కు కఠిన ప్రశ్నలు ఎదురైనట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది, ఇది అంతర్జాతీయ వేదికపై ఆ దేశానికి నిరాశ కలిగించిందని విశ్లేషకులు భావిస్తున్నారు. పహల్గామ్‌లో ఏప్రిల్ 22న చోటుచేసుకున్న ఉగ్రదాడిలో 26 మంది అమాయక పౌరులు, వీరిలో అధికశాతం పర్యాటకులు, మృతిచెందడం దేశవ్యాప్తంగా తీవ్ర ఆగ్రహావేశాలకు దారితీసింది. ఈ దాడి వెనుక పాకిస్థాన్ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న లష్కరే తోయిబా ఉగ్రవాద సంస్థ హస్తం ఉందని భారత్ ఆరోపిస్తోంది. ఈ పరిణామాలపై ఐరాస సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఇరు దేశాల మధ్య సంబంధాలు గత కొన్నేళ్లలో ఎన్నడూ లేనంత స్థాయికి చేరాయని, పరిస్థితి చేయిదాటిపోయే ప్రమాదం పొంచి ఉందని ఆయన హెచ్చరించారు. ఈ సమస్యకు సైనిక చర్య పరిష్కారం కాదని స్పష్టం చేసిన గుటెరస్, ఇరు దేశాలు సంయమనం పాటించి, వివాదాస్పద చర్యల నుంచి వెనక్కి తగ్గాలని పిలుపునిచ్చారు. సోమవారం జరిగిన రహస్య చర్చల సందర్భంగా, భద్రతా మండలి సభ్యులు పహల్గామ్ దాడిలో లష్కరే తోయిబా ప్రమేయంపై పాకిస్థాన్‌ను నిలదీసినట్లు సమాచారం. పర్యాటకులను వారి మత విశ్వాసాల ఆధారంగా లక్ష్యంగా చేసుకున్నారన్న ఆరోపణలపై కూడా సభ్యదేశాలు వివరాలు కోరినట్లు తెలిసింది. పాకిస్థాన్ ఇటీవల జరిపిన క్షిపణి పరీక్షలు, అణ్వాయుధాల ప్రస్తావన ఉద్రిక్తతలను మరింత తీవ్రతరం చేస్తున్నాయని కొన్ని సభ్య దేశాలు ఆందోళన వ్యక్తం చేశాయి. ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించిన సభ్యులు, దోషులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకతను నొక్కిచెప్పారు. పాకిస్థాన్ చెబుతున్న 'ఫాల్స్ ఫ్లాగ్' ఆరోపణలను సభ్యదేశాలు పరిగణనలోకి తీసుకోలేదని దౌత్య వర్గాలు పేర్కొన్నాయి. ఈ సమావేశం భద్రతా మండలి ప్రధాన ఛాంబర్‌లో కాకుండా, దానికి సమీపంలోని సంప్రదింపుల గదిలో జరిగింది. మే నెలకు గానూ భద్రతా మండలి అధ్యక్ష బాధ్యతలు నిర్వహిస్తున్న గ్రీస్ రాయబారి ఇవాంజెలోస్ సెకెరిస్, ఈ సమావేశాన్ని 'ఫలవంతమైన, సహాయకరమైన భేటీ'గా అభివర్ణించారు. ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు తగ్గించడానికి ఈ సమావేశం దోహదపడగలదని ఆయన ముందుగా ఆశాభావం వ్యక్తం చేశారు. మరోవైపు, రష్యా దౌత్యవేత్త ఒకరు, "మేము ఉద్రిక్తతలు తగ్గాలని ఆశిస్తున్నాము" అని వ్యాఖ్యానించారు.

అయితే, ఈ అంశాన్ని అంతర్జాతీయ వేదికపైకి తీసుకెళ్లి, భారత్‌పై ఒత్తిడి తేవాలన్న పాకిస్థాన్ ప్రయత్నాలు ఫలించలేదని భారత దౌత్య వర్గాలు అంచనా వేస్తున్నాయి. "గతంలో మాదిరిగానే పాకిస్థాన్ ఆర్భాటం మరోసారి విఫలమైంది" అని ఐరాసలో భారత మాజీ శాశ్వత ప్రతినిధి సయ్యద్ అక్బరుద్దీన్ వ్యాఖ్యానించారు. మండలి నుంచి ఎలాంటి అర్థవంతమైన స్పందన రాలేదని, పాక్ యత్నాలను భారత దౌత్యం విజయవంతంగా తిప్పికొట్టిందని ఆయన అన్నారు. చాలా సభ్య దేశాలు ఈ సమస్యను భారత్‌తో ద్వైపాక్షికంగా పరిష్కరించుకోవాలని పాకిస్థాన్‌కు సూచించినట్లు సమాచారం.

దీనికి విరుద్ధంగా, ఐరాసలో పాకిస్థాన్ శాశ్వత ప్రతినిధి అసిమ్ ఇఫ్తికార్ అహ్మద్ మాట్లాడుతూ, ఈ సమావేశం ద్వారా తమ లక్ష్యాలు "చాలా వరకు నెరవేరాయి" అని పేర్కొన్నారు. క్షీణిస్తున్న భద్రతా వాతావరణం, పెరుగుతున్న ఉద్రిక్తతలపై చర్చించడం, తీవ్ర పరిణామాలకు దారితీసే ఘర్షణలను నివారించడం, ఉద్రిక్తతలు తగ్గించడం వంటి అంశాలపై అభిప్రాయాలు పంచుకోవడమే తమ ఉద్దేశమని ఆయన తెలిపారు. తాము ఘర్షణను కోరుకోవడం లేదని, అయితే తమ సార్వభౌమత్వాన్ని, ప్రాదేశిక సమగ్రతను కాపాడుకోవడానికి సిద్ధంగా ఉన్నామని అహ్మద్ స్పష్టం చేశారు. సింధు జలాల ఒప్పందాన్ని భారత్ నిలిపివేయడాన్ని కూడా పాకిస్థాన్ ఈ సమావేశంలో ప్రస్తావించింది.

# 1971 తర్వాత తొలిసారి దేశవ్యాప్త మాక్‌డ్రిల్స్... అప్పుడు ఎలా నిర్వహించారంటే?

**యుద్ధ సన్నద్ధతలో భాగంగా భారత్‌లో భారీ పౌర రక్షణ డ్రిల్స్**
**పౌర రక్షణే లక్ష్యంగా దేశమంతటా మాక్‌డ్రిల్స్**
**కేంద్ర హోంశాఖ ఆధ్వర్యంలో 259 కీలక ప్రాంతాల్లో ఈ డ్రిల్స్**

దాదాపు ఐదు దశాబ్దాల విరామం తర్వాత దేశవ్యాప్తంగా పౌర రక్షణ మాక్‌డ్రిల్స్‌ను నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. 1971 యుద్ధం తర్వాత ఈ స్థాయిలో దేశమంతటా ఇలాంటి డ్రిల్స్ చేపట్టడం ఇదే మొదటిసారి. సంక్షోభ సమయాల్లో, ముఖ్యంగా గగనతల దాడుల వంటి విపత్కర పరిస్థితుల్లో పౌరుల ప్రాణాలను ఎలా కాపాడుకోవాలనే దానిపై అవగాహన కల్పించడం, యంత్రాంగాన్ని సన్నద్ధం చేయడమే ఈ మాక్‌డ్రిల్స్ ముఖ్య ఉద్దేశ్యం. ఇందుకోసం దేశవ్యాప్తంగా 259 కీలక ప్రాంతాలను కేంద్ర హోం శాఖ ఎంపిక చేసింది. గతంలో 1962, 1965, 1971 యుద్ధాల సమయంలో ఇలాంటి మాక్‌డ్రిల్స్ నిర్వహించారు. కార్గిల్ యుద్ధ సమయంలో కూడా డ్రిల్స్ జరిగినా, అవి కేవలం సరిహద్దు రాష్ట్రాలకే పరిమితమయ్యాయి. కానీ ఈసారి దేశవ్యాప్తంగా వీటిని చేపట్టడం ప్రాధాన్యత సంతరించుకుంది.



**1971లో ఏం జరిగిందంటే?**

1971 నాటి అనుభవాలను సీనియర్ జర్నలిస్టు మధురేంద్ర ప్రసాద్ సిన్హా గుర్తుచేసుకుంటూ, యుద్ధానికి కొన్ని రోజుల ముందు డ్రిల్స్ ప్రారంభమై, పాకిస్థాన్ లొంగిపోయే వరకు కొనసాగాయని తెలిపారు. "సాయంత్రం 6:30 గంటలకల్లా అందరూ ఇళ్లకు చేరుకునేవారు. సైరన్ మోగగానే లైట్లు ఆపేసి, సురక్షిత ప్రాంతాల్లో నిశ్శబ్దంగా దాక్కునేవాళ్లం" అని ఆయన వివరించారు. సైరన్ వినగానే నేలపై పడుకుని చెవులు గట్టిగా మూసుకునేవారమని ఆర్కే శర్మ అనే రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి తన అనుభవాలను పంచుకున్నారు.



**అందుకే మాక్‌డ్రిల్స్**

ఈ మాక్‌డ్రిల్స్‌లో భాగంగా పలు కీలక అంశాలను పరీక్షించనున్నారు. శత్రు విమానాలు, క్షిపణులు లేదా డ్రోన్‌ల దాడుల హెచ్చరిక వ్యవస్థల పనితీరును అంచనా వేయడం, వాయుసేనతో హాట్‌లైన్, రేడియో కమ్యూనికేషన్‌ను సిద్ధం చేసుకోవడం, కంట్రోల్ రూమ్‌ల సామర్థ్యాన్ని పరీక్షించడం వంటివి ఇందులో ఉన్నాయి. అలాగే, బ్లాక్‌అవుట్ (లైట్లు పూర్తిగా ఆపివేయడం) సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వాటి ప్రభావాన్ని అంచనా వేస్తారు. పౌరులు, పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, హోంగార్డులు, సివిల్ డిఫెన్స్ వార్డెన్లు, నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ సభ్యులు ఈ డ్రిల్స్‌లో పాల్గొనాలని కేంద్రం పిలుపునిచ్చింది. సివిల్ డిఫెన్స్ సర్వీసుల (వార్డెన్ సేవలు, అగ్నిమాపక, సహాయక చర్యలు) స్పందనను, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే ప్రణాళికల పనితీరును కూడా ఈ డ్రిల్స్ ద్వారా పరిశీలిస్తారు. అంతేకాకుండా, కీలకమైన పరిశ్రమలు, ప్రభుత్వ భవనాలు, సైనిక స్థావరాలు, విద్యుత్ కేంద్రాలు, కమ్యూనికేషన్ హబ్‌లను శత్రువుల ఉపగ్రహాలు, గగనతల నిఘా నుంచి దాచిపెట్టేందుకు కెమోఫ్లాజ్ (పరిసరాల్లో కలిసిపోయేలా రంగులు వేయడం లేదా కప్పడం) చేయడాన్ని కూడా సాధన చేయనున్నారు. 1971 యుద్ధ సమయంలో ఆగ్రాలోని ఖేరియా వైమానిక స్థావరం పాక్ లక్ష్యాల్లో ఒకటిగా ఉండటంతో, సమీపంలోని తాజ్‌మహల్‌కు హాని జరగకుండా ఆకుపచ్చటి వస్త్రంతో కప్పి ఉంచిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేసుకోవచ్చు.

# 14 ఏళ్లుగా ఆ పంచాయతీకి ఆయనే కార్యదర్శి.

## -ప్రభుత్వ బదిలీలు ఆయనకు వర్తించవా.-తమనంపూడి రామకృష్ణారెడ్డి బిజెపి నేత.



**రావులపాలెం, మే 06 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

రావులపాలెం స్థానిక భారతీయ జనతాపార్టీ కార్యాలయం నందు రాష్ట్ర పదాదికారి గుంటూరు జిల్లా ఇంచార్జీ తమనంపూడి రామకృష్ణారెడ్డి పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రావులపాలెం పంచాయతీ కార్యదర్శి ఎల్ దుర్గాప్రసాద్ గత 14 సంవత్సరాలుగా రావులపాలెం గ్రామంలో కార్యదర్శి గా విధులు నిర్వహిస్తున్నారని, రెగ్యులర్ గా, డేప్యుటేషన్ గా, మరోవిధం గానో పంచాయతీ కార్యదర్శిగా కొనసాగుతున్నారని, ఆయన భలం ఏమిటో, పైఅధికారుల బలహీనత ఏమిటో మాకు అర్థం కావటం లేదని, ఏ అధికారి అయినా 3 సంవత్సరములకు ఒకసారి బదిలీ జరుగుతాయని, తప్పని పరిస్థితిలో ఒకటి లేదా రెండు సంవత్సరాలు అదనంగా ఉంటారని, కానీ 14 సంవత్సరాలుగా ఎల్ దుర్గాప్రసాద్ నే రావులపాలెం పంచాయతీ కార్యదర్శిగా ఎందుకు కొనసాగుతున్నారు.? ఇంతకంటే సమర్ధుడైన అధికారి పంచాయతీ రాజ్ శాఖలో లేరా అని ప్రశ్నించారు. ఇంత సుధీర్గకాలం ఇక్కడే ఉండిపోయిన దుర్గాప్రసాద్ యొక్క వ్యవహార శైలి చాలా అనుమానాస్పదమని, స్వచ్ఛభారత్ నిధుల విషయం లోను, చెత్త నుండి సంపద నిర్వహణా విషయంలోనూ, గ్రామములో అక్రమ కట్టడాల పైన దుర్గా ప్రసాద్ ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని, గ్రామం లో అక్రమకట్టడాల పై పిర్యాదులు చేసినా చర్యలు తీసుకోవడం లేదని, కోర్టు నుంచి ఆర్డర్ లు తెచ్చినా కాలయాపన చేసి అక్రమ నిర్మాణ దారులకు తప్పించుకునే విధంగా సహకారం చేస్తున్నారని, పంచాయతీ రోడ్డులను ఆక్రమించి నిర్మాణాలు చేసిన వాటిపై పిర్యాదు చేసినా పట్టించు కోవడం లేదని, గ్రామ సభను కూడా సరిగా నిర్వహించడం లేదని, గ్రామసభ తీర్మానాలను రిజిస్టర్ లో రాసి క్రింద సంతకాలు తీసుకోవలసి ఉండగా, గ్రామసభ తీర్మానించిన తీర్మానాలను రిజిస్టర్ లో రాయకుండా సంతకాలు తీసుకుంటున్నారని, ఇది అతిపెద్ద నేరము, సర్వోన్నత మైన గ్రామసభనే తప్పుదోవ పట్టించడము, దుర్గాప్రసాద్ వలన గ్రామ ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కొత్తపేట ఆర్డిఓ శ్రీకర్ కి 21-4-2025 తేదిన పబ్లిక్ గ్రీవెన్స్ లో భారతీయ జనతా పార్టీ తరపున రావులపాలెం మండల బిజెపి అధ్యక్షులు కొవ్వూరి వెంకట కృష్ణారెడ్డి పిర్యాదు చేశారని, పిర్యాదు పై స్పందించిన ఆర్డిఓ శ్రీకర్ విచారణ జరిపి నివేదిక పంపాల్సిందిగా రావులపాలెం మండల ఏంపిడిఒ కి పంపించారని అన్నారు. రావులపాలెం ఏంపిడిఓ కి 22-4- 2025 తేదిన ఫోన్ చేసి ఆర్డిఓ కి ఇచ్చిన గ్రీవెన్స్ పిర్యాదు గురించి తెలియజేసీ పిర్యాదు పై విచారణను పారదర్శకం గా జరిపించమని, విచారణకు మేము హాజరు అవుతామని తెలిపామన్నారు. కానీ మే 5వ తేదీన మీరు ఇచ్చిన గ్రీవెన్స్ పిర్యాదు పరిష్కరించడమైనదని మెసేజ్ రావడం జరిగినది. తమని ఏమాత్రం పిలవకుండా సమస్యను ఎలా పరిష్కరించారొ తమకు అర్థం కావడం లేదని ఏంపిడీఓ కి కాల్ చేసినా ఫోన్ రిసీవ్ చేసుకోలేదని, వారి కార్యాలయాని కి వెళ్ళి కలవడానికి ప్రయత్నించినా కలవలేదని ఆర్డిఓ కి మరలా పిర్యాదు చేయడం జరిగిందని ఆర్డిఓ శ్రీకర్ తగుచర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారని రామకృష్ణా రెడ్డి పత్రికా సమావేశం లో తెలిపారు. దుర్గా ప్రసాద్ ని విధులనుంచి తప్పించి సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. దుర్గాప్రసాద్ విధులనుంచి తప్పించక పోతే, విచారణ ను ప్రభావితం చేస్తారని క్రింది అధికారులను తగు సమాచారములు ఇవ్వకుండా భయ భ్రాంతులకు గురిచేస్తారని రామకృష్ణా రెడ్డి ఆరోపించారు. ఈ సమావేశం లో రావులపాలెం మండల బిజెపి అధ్యక్షులు కె వెంకట కృష్ణారెడ్డి, ఆత్రేయపురం మండల అధ్యక్షుడు ఉమ్మిడిశెట్టి వెంకటేశ్వరరావు, ఆలమూరు మండల బిజెపి అధ్యక్షుడు శ్రీరామ్, రావులపాలెం మండల ప్రధాన కార్యదర్శులు ఎం రామకృష్ణ, జి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొనారు.



# వానపల్లి పళ్లాలమ్మ జాతర మహోత్సవ గోడ పత్రిక ఆవిష్కరణ



**కొత్తపేట, మే 6,(తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

కొత్తపేట మండలం వానపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ పళ్లాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవ గోడ పత్రికను మంగళవారం కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆవిష్కరించారు. కొత్తపేట మండలం వాడపాలెంలో ఎమ్మెల్యే స్వగృహం వద్ద గోడ పత్రికల ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ నెల 11వ తేదీన చిన్న జాగారం,12వ తేదీన పెద్ద జాగారం,13వ తేదీన తీర్థం జరుగుతుందని ఆలయ అధికారులు తెలిపారు. అలాగే ఈ నెల 13వ తేదీ నుంచి వచ్చే నెల 13వ తేదీ వరకు నెల రోజుల పాటు తీర్థం జరుగుతుందని చెప్పారు. భక్తులంతా అమ్మవారిని దర్శించుకుని ఆశీస్సులు పొందాలని ఎమ్మెల్యే సత్యానందరావు కోరారు.

# వాడపల్లి అన్న ప్రసాద భవన నిర్మాణానికి దాతల విరాళాలు







**ఆత్రేయపురం, మే 6,(తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

కోనసీమ తిరుమల ఆత్రేయపురం మండలం వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో చేపట్టిన వకుళమాత అన్న ప్రసాద భవన నిర్మాణానికి పలువురు దాతలు విరాళాలు అందజేసారు. కాతేరుకు చెందిన వెంకటేష్,శ్రీమతి ప్రణవి చౌదరి దంపతులు రూ.50,116, కొత్తపేటకు చెందిన తురగా సత్యనారాయణమూర్తి, తురగా గోపాలకృష్ణమూర్తి రూ.1,00,005, రాజమండ్రికి చెందిన మండవిల్లి శ్రీరామచంద్రమూర్తి, పద్మిని దంపతులు, మండవిల్లి వెంకట సత్య శ్యాం మనోహర్ రూ.54,199 విరాళంగా సమర్పించారు. ప్రత్యేక దర్శనం అనంతరం దాతలకు దేవస్థానం కార్యనిర్వహణాధికారి, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు, సిబ్బంది స్వామి వారి చిత్ర పటాలు అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.

# సమన్వయంతో ప్రజా సమస్యల పరిష్కరించాలి.

## -ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.





**కొత్తపేట, మే 06 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయం తో పనిచేసి ప్రజల సమస్యలను పరిష్కరించాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. కొత్తపేటలోని బండారు బులిసత్యం చంద్రావతి కాపు కళ్యాణ మండపంలో నియోజకవర్గ స్థాయిలో అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్, ఆకుల రామకృష్ణ, అయినవిల్లి సత్తిబాబు గౌడ్ పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అందుకు తగ్గట్టుగా అందరూ సిద్ధంగా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో పలు గ్రామాలలోని సమస్యలను పలువురు నాయకులు అధికారుల దృష్టికి తీసుకురావడంతో ఎమ్మెల్యే కలుగజేసుకుని సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. ఆత్రేయపురం మండలం ర్యాలీ గ్రామం, పేరవరం తదితర గ్రామాల్లో లోవోల్టేజ్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో పారిశుధ్యం సక్రమంగా నిర్వహించాలని ఎమ్మెల్యే సూచించారు. రెవెన్యూ సమస్యలను సమావేశంలో లేవనెత్తడంలో పరిష్కార మార్గాలు చూసి పరిష్కరించాలని నాలుగు మండలాల తహశీల్దారు లను ఎమ్మెల్యే ఆదేశించారు. వేసవి కాలం దృశ్యా త్రాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరారు. అన్ని శాఖలలోనూ పని తీరు మెరుగు చేసుకోవాలని అధికారులకు, ఉద్యోగులను, సిబ్బందికి ఎమ్మెల్యే సత్యానందరావు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రేపు అమలాపురంలో రైతుకు అండగా కార్యక్రమం.

## -ఏర్పాట్లను పరిశీలించిన వైసిపి జిల్లా అద్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి.



**రావులపాలెం, మే 06 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రేపు నిర్వహించే రైతుకు అండగా వైఎస్ఆర్సీపీ రిలే దీక్ష కార్యక్రమం ఏర్పాట్లను అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి, అమలాపురం నియోజకవర్గం కోఆర్డినేటర్ పినిపే శ్రీకాంత్, పి.గన్నవరం నియోజకవర్గ కోఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు, జిల్లా వైసిపి ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు కలసి పరిశీలించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న వైఎస్ఆర్సిపి కార్యకర్తలు నాయకులు అంతా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# కోనసీమలో మరో లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

## - జిల్లా జాయింట్ కలెక్టర్ నిషాంతి



**అమలాపురం, మే 6, (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా గతంలో ఇచ్చిన రెండు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యానికి అదనంగా మరో లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతు సేవా కేంద్రాల ద్వారా కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం అనుమతిని మంజూరు చేసిందని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి వెల్లడించారు. మంగళవారం అమలాపురం కలెక్టరేట్ లో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆమె వివరాలు వెల్లడించారు. ప్రస్తుత రబీ సీజన్లో దిగుబడిలో 34 శాతమైన రెండు లక్షల మెట్రిక్ టన్నుల మేరకు మాత్రమే కొనుగోలు చేయాలని ప్రభుత్వం తొలుత నిర్దేశించిందని చెప్పారు. అయితే ఈనెల 5వ తేదీన కాకినాడలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ నిర్వహణ తీరుపై జరిగిన సమీక్షలో జిల్లా యంత్రాంగం, రైసు మిల్లర్లు టార్గెట్ పెంచాలని చేసిన అభ్యర్థన మేరకు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అదనంగా లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ఆమోదించారని తెలిపారు. ఈ టార్గెట్ లో 40 వేల మెట్రిక్ టన్నులు బాయిల్ రైసు, 60 వేల మెట్రిక్ టన్నులు రా రైస్ సేకరించాలని లక్ష్యంగా నిర్దేశించారన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో 1.02 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించి 24 గంటల లోపు ధాన్యం సొమ్ములు రైతు ఖాతాకు జమ చేయడం జరిగిందన్నారు. మిల్లర్లకు బ్యాంకు గ్యారంటీలను కూడా 1:2 గా తగ్గించిందన్నారు. ఉదాహరణకు ఒక కోటి రూపాయలు బ్యాంకు గ్యారంటీ ఇస్తే రెండు కోట్ల మేర ప్రభుత్వపరంగా మిల్లర్లు ధాన్యాన్ని కొనుగోలు చేసుకునేందుకు అవకాశం కల్పించిందన్నారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలను దృష్టిలో పెట్టుకుని రైతులకు నష్టం వాటిల్లకుండా ప్రభుత్వం దృష్టి సారించిందని రైతులు కూడా వాతావరణ హెచ్చరికలకు అనుగుణంగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆరుగాలం శ్రమించి పండించిన పంట అకాల వర్షాలకు తడిసి పోయి ఏ ఒక్క రైతుకు అన్యాయం జరగకుండా రైతు సంక్షేమమే పరమావధిగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఏవైనా ఇబ్బందులు, సమస్యలు, సందేహాలు ఉన్నట్లయితే జిల్లాస్థాయిలో ఉన్న కమాండ్ కంట్రోల్ రూమ్ నెంబర్లు 83094 32487, 94416 92275 సంప్రదించి నివృత్తి చేసుకొని పరిష్కార మార్గాలు పొందాలన్నారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి తేమ శాతం 17 గా ఉంటే కనీస గిట్టుబాటు ధరను చెల్లిస్తారని, 18 శాతం ఉంటే ఒక కేజీ, 19 శాతం ఉంటే 2 కేజీలు , 20 శాతం ఉంటే 3 కేజీలు, 21 శాతం ఉంటే 4 కేజీలు, 22 శాతం ఉంటే 5 కేజీలు, 22 శాతం కన్నా తేమ శాతం ఎక్కువ ఉన్నా ఐదు కేజీలు మాత్రమే తరుగును విధించాలని మిల్లర్లను ఆదేశించామన్నారు. బొండాలు రకానికి బహిరంగ మార్కెట్లో డిమాండ్ ఉందన్నారు. రైతు సేవా కేంద్రాల గ్రామ వ్యవసాయ సహాయకుల ద్వారా ధాన్యం పండించిన రైతులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించడం జరుగుతోందన్నారు. గతంలో దీపం 1 పథకం కింద ప్రభుత్వం ఉచిత గ్యాస్ కనెక్షన్లు ఇచ్చేదని ప్రస్తుతం దీపం 2 కింద నాలుగు నెలలకు ఒక సిలిండర్ ను ఉచితంగా అందిస్తోందని ఈ విధంగా ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా తెల్ల రేషన్ కార్డు కలిగిన వారికి అందించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో పౌరసరఫరాల శాఖ అధికారి ఏ.ఉదయ భాస్కర్, పౌరసర ఫరాల జిల్లా మేనేజర్ కుమారి ఎం. బాల సరస్వతి, అసిస్టెంట్ మేనేజర్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు



# తమ ప్రభుత్వం రైతు ప్రభుత్వం..

## -రైతుల నుండి ప్రతి ధాన్యం గింజ కొనుగోలు చేస్తాం..-ధాన్యం కొనుగోలుకు ప్రత్యేక చర్యలు బ్యాంకు గ్యారంటీలు..-పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

**భీమవరం, మే 06 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

అకాల వర్షాలు సంభవించిన నేపథ్యంలో ప్రతి రైతు వద్ద నుండి కూటమీ ప్రభుత్వం ప్రతి గింజను కొనుగోలు చేస్తుందనిఆంధ్రప్రదేశ్ పౌర సరఫరాలు, ఆహారం , వినియోగదారుల వ్యవహారాల మంత్రి నాదేండ్ల మనోహర్ అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా కలెక్టరేట్లో మంగళవారం తన శాఖకు సంబంధించిన అధికారులు పశ్చిమగోదావరి ఏలూరు జిల్లా అధికారులు రైస్ మిల్లర్లు, నియోజకవర్గాల ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు అనంతరం మీడియాతో నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ అకాల వర్షాల నేపథ్యం ధాన్యం కొనుగోలుకు సంబంధించి క్షేత్ర స్థాయిలో కొన్ని అపోహలు రావడానికి అవకాశం కల్పించిందన్నారు. ప్రభుత్వం తన కోటాకు ,టార్గెట్ కు సంబంధించి ధాన్యం కొనుగోలు చేయడం పూర్తి కావడంతో ఇక రైతులు తమ ప్రభుత్వం ధాన్యం ఎక్కడ కొనుగోలు చేయదోనని అభద్రతాభావమును ఎదుర్కొన్నారని అయితే తమ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అన్నారు గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం రైతులను కుంభకోణాలకు రాజకీయ లబ్ధికి వినియోగించుకుందని ఆయన ఆరోపించారు. కూటమీ ప్రభుత్వం రైతుల కోసం ఎంతో పారదర్శకతగా పనిచేస్తుందన్నారు గోనే సంచులు దగ్గర నుండి రవాణా అలాగే తనకి ఇష్టమైన మిల్లులను ఎంచుకోవడానికి రైతులకు స్వేచ్ఛనిచ్చిందన్నారు. రబీ,ఖరీఫ్ లలో రాష్ట్రంలో 48 లక్షల 90 వేల టన్నుల వరి ధాన్యమును కొనుగోలు చేశామన్నారు 11వేల 400 కోట్ల రూపాయలను 24 గంటల్లో రైతులు బ్యాంకు ఖాతాల్లో వేసామన్నారు. గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం సంవత్సరానికి 37, మెట్రిక్ టన్నుల ధాన్యమును మాత్రమే రైతుల నుండి కొనుగోలు చేసిందన్నారు తాము గత ప్రభుత్వం కంటే 11 లక్షల మెట్రిక్ టన్నులు అదనంగా ధాన్యమును సేకరించామన్నారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వం రైతులకు చెల్లించవలసిన 1574 కోట్ల రూపాయలను తమ ప్రభుత్వమే అధికారంలోకి వచ్చిన తర్వాత చెల్లించిదన్నారు. పశ్చిమగోదావరి జిల్లాలో 7 లక్షల 50 వేల టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేశామన్నారు దానికి తగ్గట్టుగా ఐదు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యమును కొనుగోలు చేసి 1180 కోట్ల రూపాయలు రైతులకు జమ చేశామన్నారు ఏలూరు జిల్లాలో 3 లక్షల 53 వేల టన్నులు దిగుబడి వస్తుందని అంచనా వేశామన్నారు దానికి తగ్గట్టుగా రెండు లక్షల 20వేల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేశామన్నారు రైతుల ఖాతాల్లో 487 కోట్ల రూపాయలు జమ చేసా మన్నారు.వివిధ కోణాల్లో క్షేత్ర స్థాయిల్లో పరిశీలించి ప్రజా ప్రతినిధుల పెద్దలు అనుభవంతో పశ్చిమగోదావరి జిల్లాలో మరో ఒక లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యమును కొనుగోలు చేయాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. ఏలూరు జిల్లాలో 50వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడానికి నిర్ణయించామన్నారు. మిల్లర్ల సమస్యలపై కూడా సమీక్షా సమావేశంలో నిర్ణయం తీసుకున్నామన్నారు వారు బాధ్యతగా ధాన్యం కొనుగోలు చేయడానికి అవసరమైన బ్యాంకు గ్యారంటీలను 1:2 నిష్పత్తిలో అమలు చేస్తామన్నారు కోటా అయిపోయిందని ఎలాంటి బ్యాంకు గ్యారంటీ లేదని మిల్లర్లు అనుకోకుండా తగిన చర్యలను తీసుకుంటున్నామన్నారు చివరకు వాట్సప్ ద్వారా కూడా రైతులు స్వేచ్ఛగా ధాన్యం అమ్ముకునేందుకు తమ ప్రభుత్వం కొత్త వ్యవస్థను ఏర్పాటు చేసిందన్నారు. అకాల వర్షాలను దృష్టిలో పెట్టుకుని రైతులకు 50శాతం సబ్సిడీతో టార్పాలిన్లను అందించనున్నామన్నారు. ఈ సమావేశంలో భీమవరం శాసనసభ్యులు, పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ పులపర్తి రామాంజనేయులు నరసాపురం, తణుకు ,తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్, ఆరిమిల్లి రాధాకృష్ణ, బొలిశెట్టి శ్రీనివాస్ లతోపాటు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఏలూరు జిల్లా జాయింట్ కలెక్టర్ దాత్రి రెడ్డి పౌర సరఫరాల శాఖ అధికారులు రైస్ మిల్లర్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు



# సమస్యల పరిష్కారం దిశగా అధికారుల అడుగులు

## సాదా సీదాగా సర్వసభ్య సమావేశం




**వి.ఆర్.పురం, మే6(తెలుగు రాష్ట్రం విలేకరి):**





సమస్యల పరిష్కారం దిశగా అధికారుల అడుగులు, సాదా సీదాగా సర్వసభ్య సమావేశం జరిగింది. మంగళవారం మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం రేఖపల్లి లోని మండలప్రజా పరిషత్ మీటింగ్ హాల్ నందు ఎం.పి.పి, కారం లక్ష్మి అధ్యక్షతన జరిగింది. మండలంలోని సర్పంచులు, ఏం.పి.టి.సి.లు,సంభందిత శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సమావేశంలో ఎం.పి.పి కారంలక్ష్మి, జడ్పి.టి.సి వాళ్ళ రంగారెడ్డి మాట్లాడుతూ ఎండాకాలం కారణంగా మండలంలో అక్కడక్కడ మంచినీటిఎద్దడి ఉందని, ప్రజలకు ఇబ్బంది లేకుండా సర్పంచ్ లు సంబంధిత శాఖ అధికారులు వెంటనే మంచినీటి సమస్య పరిష్కరించాలని సూచించారు. రాబోవు వర్షాకాలంలో వర్షాల ప్రభావం కారణంగా తలెత్తే ఇబ్బందులు వాటికి పరిష్కార మార్గాలను అన్వేశించాలన్నారు. గ్రామాల్లో పారిశుధ్య పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని, తద్వారా మలేరియా, డెంగ్యూ వైరస్ ని, కొంత అడ్డుకోవచ్చునని వివరించారు. శ్రీరామగిరి సర్పంచ్ పులి సంతోష్ కుమార్ మాట్లాడుతూ వి.ఆర్.పురం బి.సి కాలనీ నుంచి రేఖపల్లి తహసీల్దార్ కార్యాలయం సెంటర్ వరకు, వెట్ మిక్స్ చేసి వదిలేసిన రోడ్డుకు, తారురోడ్డు ఎప్పుడు వేస్తారని సంబంధిత అధికారిని నిలదీశారు. దానికి స్పందించిన ఆశాఖ నుండి హాజరైన ప్రవీణ్ మాట్లాడుతూ వారం రోజుల్లో తారు రోడ్డు వేసే పనులు మొదలు పెట్టిస్తామని సభకు తెలిపారు. గుర్రంపేట, చినమట్టపల్లి, గ్రామాలలో విద్యుత్ శాఖ విద్యుత్ స్తంభాలు వేసి విద్యుత్ కనెక్షన్ ఇవ్వడంలేదని త్వరగా కనెక్షన్ ఇచ్చి కరెంట్ సదుపాయం కల్పించాలని, చిన్నమట్టపల్లి ఎం.పి.టి.సి పూనం ప్రదీప్ కుమార్ ప్రశ్నించగా.. స్పందించిన విద్యుత్ శాఖ అధికారులు మాట్లాడుతూ 3లేదా4 రోజుల్లో ఆ విద్యుత్ సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశానికి మండల ప్రజా పరిషత్ ఏం.పి.డి.వో ఆంజనేయులు, వైస్ ఎం.పి.పి.లు ముత్యాల భవాని, వడ్డాణపు భాగ్యలక్ష్మి, ఎం.పి.టి.సి వాళ్ల వెంకటేశ్వర్ రెడ్డి, సర్పంచులు పూనం సరోజిని, వెట్టి లక్ష్మి, కారం బుచ్చమ్మ, వడ్డాణపు శారద, సోడే నరసమ్మ, పిట్టా రామారావు, ముట్ల బాలరాజు, గ్రామపంచాయతీ సెక్రెటరీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్

## -సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు ఎంపీ మహేష్ కుమార్ ఆదేశం



**ఏలూరు మే 06 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మంగళవారం ఉదయం స్థానిక క్యాంపు కార్యాలయంలో పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలకు అందుబాటులో ఉన్నారు. ఈ సందర్భంగా ఆయ గ్రామాల నుంచి తరలివచ్చిన ప్రజల నుంచి ఎంపీ మహేష్ కుమార్ అర్జీలు స్వీకరించారు. పలువురు వ్యక్తిగత, మరికొందరు సామాజిక సమస్యలపై ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కు వినతి పత్రాలు అందజేశారు. ప్రజల నుంచి తనకు వచ్చిన అర్జీల తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎంపీ మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. నిధులతో సంబంధం ఉన్న సమస్యల పరిష్కారానికి అంచనాలు రూపొందించి ప్రభుత్వానికి ప్రతిపాదన నివేదిక పంపించాలని ఎంపీ మహేష్ కుమార్ అధికారులకు సూచించారు.

# మాలల మహా రణభేరి కరపత్రం ఆవిష్కరణ



**అల్లవరం,మే 06 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

మాలల మహా రణభేరి చలో కాకినాడ సభను విజయవంతం చేయాలని పిలుపునిస్తూ అల్లవరం హై స్కూల్ సెంటర్ వద్ద కరపత్రాలను మాల మహానాడు నాయకులు,కార్యకర్తలు, మాల ప్రజా ప్రతినిధుల చేతుల మీదుగా మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఉపాధ్యక్షులు పెయ్యల పరశురాముడు, రాష్ట్ర కార్యదర్శి నాతి శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షులు జల్లి శ్రీనివాసరావు, కొనుకు బాపూజీ,సాధనాల శ్రీను,వైస్ ఎంపీపీ వడ్డి గంగ,మంగం నాగభూషణం,తాళ్ళ సాంబ మూర్తి, పరమట శ్రీను,వాకపల్లి హరీష్, బళ్ళ శ్యామ్, రొక్కాల నాగేశ్వరావు, సాపే ధర్మరాజు, బొంతు శ్రీను,గోసంగి వెంకటేశ్వర రావు,సాపే రమేష్, పోతుల సత్యనారాయణ, బళ్ళ సత్యనారాయణ, పోతుల నాగరాజు, బొంతు ప్రసాద్,జల్లి రాధా కృష్ణ, పెనుమాల విక్రమ్, గోసంగి శ్రీను, కలిగితి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# అభయాంజనేయ స్వామి ఆలయంలో భోజనశాల నిర్మాణం

## -ఎంపీ నిధులు రూ.35 లక్షలు కేటాయింపు.-ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడి.



**ఏలూరు మే 06 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

భక్తుల విజ్ఞప్తి మేరకు అభయాంజనేయ స్వామి ఆలయంలో భోజనశాల నిర్మాణం చేపట్టాలని నిర్ణయించినట్లు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. పెదపాడు మండలం అప్పన్నవీడులో కొలువైన శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయాన్ని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తో కలిసి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మంగళవారం సందర్శించారు. అభయాంజనేయ స్వామి వారిని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు ఎంపీ పుట్టా మహేష్ కుమార్, ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కు ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం ఆలయ పండితులు స్వామివారి ప్రసాదాలను ఎంపీ మహేష్ కుమార్, ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కు అందజేశారు. అనంతరం ఆలయం సమీపంలో భోజనశాల నిర్మాణానికి ప్రతిపాదించిన స్థలాన్ని ఎమ్మెల్యేతో కలిసి ఎంపీ సందర్శించారు. భక్తులకు అన్నదానం నిర్వహించడానికి వీలుగా భోజనశాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని భక్తులు విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తన ఎంపీ నిధుల నుంచి రూ.35 లక్షలు భోజనశాల నిర్మాణానికి కేటాయిస్తున్నట్లు భక్తుల హర్షద్వానాల నడుమ ప్రకటించారు. సాధ్యమైనంత త్వరగా టెండర్ ప్రక్రియ పూర్తి చేసి భోజన శాల నిర్మాణ పనులు ప్రారంభిస్తామని ఎంపీ మహేష్ కుమార్ స్పష్టం చేశారు. భోజనశాలకు సౌర శక్తితో విద్యుత్, ఇతర సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ఎంపీ తెలిపారు. ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సార్వత్రిక ఎన్నికల ప్రచారాన్ని అభయాంజనేయ స్వామి ఆలయం నుంచి ప్రారంభించి భారీ మెజారిటీతో ఘనవిజయం సాధించారని తెలిపారు. అలాగే దెందులూరు నియోజకవర్గంలో ఎంపీ నిధుల నుంచి తొలి అభివృద్ధి పనులను అభయాంజనేయ స్వామి ఆలయం నుంచి ఎంపీ మహేష్ కుమార్ ప్రారంభిస్తున్నారని, దీనికి ఎంపీ మహేష్ కుమార్ కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. భోజనశాలతో పాటు ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్న క్యాంటీన్ కూడా ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే ప్రభాకర్ తెలిపారు. అనంతరం భక్తులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గారపాటి రామసీత, స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు అధికారులు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి

## -జాతీయ రహదారిపై అనధికార దాబా ,హోటల్స్ నియంత్రించాలి-జిల్లా రహదారి భద్రతా కమిటీ సమావేశంలో అధికారులకు దిశా నిర్దేశం చేసిన రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి



**ఏలూరు మే 06 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

జాతీయ రహదారిపై ప్రమాదాలకు గల కారణాలను విశ్లేషించి వాటి నియంత్రణకు వెంటనే అధికారులు కార్యాచర ప్రణాళిక రూపొందించాలని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. స్థానిక కలెక్టరేట్లోని గౌతమీ సమావేశపు హాలులో మంగళవారం జిల్లా రహదారి భద్రత కమిటీ సమావేశంలో ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్, ఎమ్మెల్యే లు బడేటి రాధాకృష్ణయ్య , చింతమనేని ప్రభాకర్, జిల్లాకలెక్టర్ కె. వెట్రిసెల్వి, జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిశోర్ లతో కలిసి అధికారులతో ప్రమాదాల నివారణపై మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ ఏలూరు జిల్లాలో ముఖ్యంగా జాతీయ రహదారిపై ప్రమాదాల కారణంగా ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని, ఇది చాలా బాధాకరమన్నారు. ఏలూరు జిల్లాను రహదారి ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రమాదాలను నియంత్రించేందుకు ప్రతీ ఒక్కరూ కలిసి రావాలన్నారు. జాతీయ రహదారిపై అనుమతులు లేకుండా ఏర్పాటుచేసిన దాబా , హోటల్స్, అనుమతి లేని ప్రదేశాలలో భారీ వాహనాల పార్కింగ్, వాహనాల అతివేగం, తదితర కారణాలతో ప్రమాదాలు సంభవిస్తున్నాయని, వీటిని నియంత్రించడం ద్వారా ప్రమాదాలను నివారించేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలన్నారు. హైవే పెట్రోలింగ్ నిరంతరం నిఘా ఉండాలని, రాత్రి సమయాలలో వెలుతురు ఎక్కువగా ప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్న ప్రదేశాలలో ఎక్కువ లైటింగ్ ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. కలపర్రు నుండి గుండుగొలను వరకు జాతీయ రహదారిపై సర్వీస్ రోడ్లు లేని ప్రదేశాలలో సర్వీస్ రోడ్లు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని జాతీయ రహదారుల అధికారులను మంత్రి ఆదేశించారు. జాతీయ రహదారిలో ప్రమాదాలు ఎక్కువగా సంభవించే బ్లాక్ స్పాట్స్ ని గుర్తించి ప్రమాదాలను నివారించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అతివేగం ప్రమాద కారణమని, జాతీయ రహదారిపై అతివేగం నియంత్రించేందుకు స్పీడ్ గన్ లను ఏర్పాటుచేసి, మితిమీరిన వేగంతో వాహనాలను నడిపే వాహనదారులపై కేసులు నమోదు చేయాలన్నారు. హైవే పై దాబా , హోటల్స్ ఏర్పాటులో అధిక పార్కింగ్ ప్రదేశం, తదితర నియమ నిబంధనల రూపొందించాలన్నారు. జిల్లా స్థాయితో పాటు నియోజకవర్గ స్థాయిలో భద్రతా కమిటీ సమావేశాలు నిర్వహించాలని, అదేవిధంగా రహదారి భద్రత, హెల్మెట్ ధారణ, తదితర భద్రతా అంశాలపై ప్రతీ కళాశాలలో మండల స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు జిల్లా యంత్రాంగం సమన్వయంతో పలు ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి మంజూరు చేయించడం జరిగిందన్నారు. సీతంపేట సమీపంలోని కొత్తగూడెం వద్ద, గుండుగొలను సమీపంలోని కొమిరెపల్లి వద్ద పాఠశాల విద్యార్థుల ఉపయోగార్థం ఫుట్ ఓవర్ బ్రిడ్జి లు మంజూరు చేయించినట్లు చెప్పారు. రహదారి ప్రమాదాల నియంత్రణపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ కలపర్రు నుండి గుండుగొలను వరకు గల జాతీయ రహదారిలో సర్వీస్ రోడ్లు లేవని, సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేయాలని కోరారు. జాతీయ రహదారిపై కొన్ని ప్రదేశాలలో రోడ్లు ఎగుడు,దిగుడుగా ఉండి వేగంగా వెళ్లే వాహనం కంట్రోల్ కాకపోవడంతో ప్రమాదాలు సంభవిస్తున్నాయన్నారు. సీతంపేట సమీపంలోని కొత్తగూడెం వద్ద, గుండుగొలను సమీపంలోని కొమిరెపల్లి వద్ద పాఠశాల విద్యార్థుల ఉపయోగార్థం ఫుట్ ఓవర్ బ్రిడ్జి లు ఏర్పాటుచేయాలని కోరారు. జాతీయ రహదారిపై నూజివీడుకు వెళ్లే సర్వీస్ రోడ్డుకు అప్రోచ్ రోడ్డు నిర్మించాలని, అక్కడ ఆర్టీసీ రిక్వెస్ట్ స్టాప్ గురించి గతంలో తాను కోరారని, రిక్వెస్ట్ స్టాప్ ఏర్పాటుచేయాలన్నారు. జాతీయ రహదారికి దగ్గరలోని కన్వెన్షన్ సెంటర్ వారు వారి వ్యర్థాలను హైవే పై వేస్తున్నారని, అనువంటి వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. జాతీయ రహదారిపై అనుమతులు లేకుండా చాలా హోటల్స్ ఏర్పాటుచేశారని, వాటికి సరైన పార్కింగ్ సౌకర్యం లేని కారణంగా వాహనాలు రోడ్డు మర్గిన్ లో ఉంచడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని, వీటిని నియంత్రించాలన్నారు. జాతీయ రహదారిపై డివైడర్ పై గార్డెనింగ్ ని కాంట్రాక్టర్లు సక్రమంగా నిర్వహించడం లేదని, వాటిని దగ్గరలోగ్రామ పంచాయతీలకు అప్పగించినట్లయితే పచ్చదనం చక్కగా ఉండి, ప్రమాదాలు నివారణకు అవకాశం ఉంటుందన్నారు. ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) మాట్లాడుతూ ఏలూరు మినీ బైపాస్ లోని కల్యాణ మండపాలు, కన్వెన్షన్ సెంటర్ వాలు వ్యర్థాలను రోడ్డుపై వేస్తున్న కారణంగా మినీ బైపాస్ రోడ్డు అంతా అపరిశుద్ధ్య పరిస్థితులు నెలకొంటున్నాయని, వ్యర్థాలను రోడ్లపై వేసే వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లా రహదారి భద్రతా కమిటీ సమావేశాలు ప్రతీ నెల నిర్వహిస్తున్నామని, సమావేశంలో జిల్లాలో ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన చర్యలు చర్చిండంతోపాటు, ప్రమాద ప్రభావిత ప్రాంతాలలో రహదారులు,భవనాలు, రవాణా, జాతీయ రహదారుల సంస్థల అధికారుల జాయింట్ ఇన్స్పెక్షన్ నిర్వహించి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కువగా ప్రమాదాలు సంభవించే 33 బ్లాక్ స్పాట్స్ ను గుర్తించామని, అక్కడ ప్రమాద హెచ్చరికను సోలార్ బ్లింకర్స్ ఏర్పాటు చేశామన్నారు. హెల్మెట్ ధారణపై, ప్రమాదాలలో గాయపడిన వారికి చికిత్స అందించేందుకు 108, 1033 టోల్ ఫ్రీ నంబర్లపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, రవాణా శాఖ ఉప కమీషనర్ కరీం , జాతీయ రహదారుల సంస్థ అధికారులు, జిల్లాలోని వివిధ శాఖల అధికారులు, ప్రభృతులు పాల్గొన్నారు.



## గోపన్నపాలెం ఎస్.ఎస్.ఆర్. ప్రభుత్వ వ్యాయామ విద్యా కళాశాలను పరిశీలించిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి.

**-బాలికల హాస్టల్ నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలి.**



**ఏలూరు మే 06 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

దెందులూరు మండలం గోపన్నపాలెంలోని శ్రీ సీతారామ ప్రభుత్వ వ్యాయామ విద్యా కళాశాలను రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, ఏలూరు ఎంపీ పుట్ట మహేష్ కుమార్, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య, కలెక్టర్ కె. వెట్రి సెల్వి మంగళవారం పరిశీలించారు. కళాశాలకు విచ్చేసిన వారికి ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ నతానియేలు, దెందులూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్, కళాశాల విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కళాశాల అభివృద్ధికి సంబంధించి అధికారులు ప్రజాప్రతినిధులు చర్చించారు. రాష్ట్రంలోనే ఏకైక వ్యాయామ విద్య కళాశాల గోపన్నపాలెం లో ఉందని దీని అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కోరారు. ప్రిన్సిపల్ నతానియేలు కళాశాలలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితిని మంత్రి, ఎమ్మెల్యేలు, ఎంపీ, అధికారులకు వివరించారు. ఫీజులు తక్కువగా ఉండటం వల్ల రాష్ట్రం నలుమూలల నుంచి ఎస్సీ, ఎస్టీ ,బీసీ విద్యార్థులు ఈ కళాశాలలో చేరతారన్నారు. వీరికి ప్రత్యేకంగా హాస్టల్ సౌకర్యం కల్పించాలని కోరారు. గతంలో కారుకోట డిగ్రీ కళాశాలకు ఇదేవిధంగా సౌకర్యం కల్పించడం వల్ల ఎక్కువ మందికి ప్రయోజనం కలిగిందని గుర్తు చేశారు. ఇందుకు సంబంధించి మంత్రి కొలుసు పార్థసారథి సాంఘిక సంక్షేమ శాఖ మంత్రితో చరవాణిలో మాట్లాడారు. అనంతరం బాలికల వసతి గృహాన్ని పరిశీలించారు. వసతి గృహంలో నెలకొన్న సమస్యలను బాలికలు మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేలు, కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎంపీ బాలికల వసతి గృహానికి సంబంధించి కోటి రూపాయలు నిధులు ఎంపీ నిధులు కేటాయించనున్నట్లు తెలిపారు. టాయిలెట్స్, తాగునీరు ఇతర సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.కార్యక్రమంలో ఆర్డిఓ అచ్యుత్ అంబరీష్, తహశీల్దార్ బి. సుమతి, యంపిడివో శ్రీదేవి, దెందులూరు ఏఎంసీ చైర్మన్ గారపాటి రామ సీత, యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ సిహెచ్. మహేష్, తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ లావేటి శ్రీనివాసరావు, భారతీయ జనతా పార్టీ ఏలూరు జిల్లా అధ్యక్షులు చౌటపల్లి విక్రమ్ కిషోర్, డి ఎస్ డి ఓ శ్రీనివాసరావు, కూటమి నాయకులు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జల జీవన్ మిషన్ ద్వారా పనులకు శ్రీకారం

**అడ్డతీగల, మే6(తెలుగు రాష్ట్రం విలేకరి):**



అడ్డతీగల మండలం డి.భీమవరం గ్రామంలో ఎమ్మెల్యే శిరీష దేవి తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం జల జీవన్ మిషన్ ద్వారా జరిగే వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులకు రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి, విజయభాస్కర్ దంపతులు భూమి పూజ చేసి, పనుల ప్రారంభానికి కూటమి పార్టీల శ్రేణులతో కొబ్బరి కాయలు కొట్టారు. ఈ కార్యక్రమంలో అడ్డతీగల మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జర్తా వెంకటరమణ రెడ్డి, జె. శ్రీనివాస్ చౌదరి, అన్నం సత్తిబాబు, రాధాకృష్ణ , మాణిక్యాల రావు, బిజెపి నాయకులు స్వప్న కుమారి, బాలయోగి, కృష్ణమూర్తి, వై. శ్రీనివాస్, వి. సతీష్ కె. శ్యామల రావు, నాగబాబు, చెక్కా శంకర్ బాబు, బాబురావు, కె. రాజబాబు, నాగబాబు, వెంకటరమణ, అబ్బాయి రెడ్డి, వై శ్రీను, శ్రీనివాస్ ఏసు బాబు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మద్ది ఆంజనేయస్వామి ఆలయంలో ప్రభాత సేవ నిత్యార్చన పూజలు



**జంగారెడ్డిగూడెం, మే 6 (తెలుగు రాష్ట్రం విలేకరి):**

గురవాయి గూడెం గ్రామం నందు తెల్ల మద్ది చెట్టు తొర్రలో స్వయంభులై వెలసిన మద్ది ఆంజనేయ స్వామి వారి ఆలయంలో తెల్లవారుజామున ఆలయ అర్చకులు స్వామివారికి ప్రభాత సేవ, నిత్యార్చన పూజ నిర్వహించారు.అనంతరం సోమవారం ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారికి ప్రీతికరమైన మంగళవారం కావడంతో పెద్ద సంఖ్యలో భక్తులు బారులు తీరి స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల హనుమాన్ నామస్మరణలతో ఆలయం మారు మ్రోగింది. భక్తులు స్వామివారి ఆలయం 108 ప్రదక్షిణలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయం వద్ద గల మజ్జిగ చలివేంద్రం వద్ద పలువురు భక్తులు దాహార్తి తీర్చుకున్నారు. మధ్యాహ్నం వరకు దేవస్థానమునకు వివిధ సేవల విరాళాల ద్వారా, రూ. 1,94,262-/ సమకూరినది. సుమారు 1500 మంది భక్తులకు స్వామివారి నిత్య అన్నదాన సత్రం నందు అన్న ప్రసాద వితరణ చేశారు. దేవస్థానం కార్య నిర్వహణ అధికారిని ఆరవి చెందిన పూజా కార్యక్రమాలు భక్తులు ఏర్పాటు చేశారు. దేవస్థానం పర్యవేక్షకులు జవ్వాది కృష్ణ, కురగంటి రంగారావు తగిన ఏర్పాట్లు చేశారు.

## వేసవి దాహార్తి తీరుస్తున్న వారధి ట్రస్టు దాతలు



**జంగారెడ్డిగూడెం, మే 6 (తెలుగు రాష్ట్రం):**

జంగారెడ్డిగూడెం పట్టణంలో నాలుగో వార్డ్ ఇందిరానగర్ కాలనీలోని భారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రం వద్ద ఈరోజు గరిమెళ్ళ బాబి, కనుపర్తి రవికుమార్, వారి సహకారంతో మజ్జిగను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం గురించి వలవల తాతాజీ మాట్లాడుతూ మా తల్లిదండ్రులు వలవల నాగభూషణం నాగమణి లా ఏర్పాటుచేసిన చలివేంద్రం వద్ద ఆరు మంగళవారాలు దాతల సహకారంతో మజ్జిగ పంపిణీ చేస్తున్నారని, మండు టెండలు దాహార్తులు తీరుస్తున్న వారధి దాతలు అందరికీ శిరస్సు వంచి పాదరాభిమానం తెలిపారు. ఈ కార్యక్రమంలో నాలుగో వార్డ్ కౌన్సిలర్ వల్ల తాతాజీ మేరీ సుశీల దంపతులు%ఓ% కొత్తపల్లి రమేష్, కంబాల పండు, రెప్ప రంగమ్మ, మార్త రామకృష్ణ, రాజకుమార్ పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు బకాయిలు చెల్లించండి



**టి. నరసాపురం, మే 6(తెలుగురాష్ట్రం విలేకరి):**

ఈనెల 20వ తారీఖున జరుగుతున్న సమ్మె సందర్భంగా ఉపాధి కార్మికులుఉద్యోగ సంఘాలు కార్మిక చట్టాలను పరిరక్షించాలని కోరుతూ జరిగే జాతీయ సమ్మెలో యావన్మంది పాల్గొని జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఏలూరు జిల్లా ఉపాధ్యక్షులు ఉపాధ్యక్షు గుడెల్లి వెంకట్రావు పత్రికను ఉద్దేశించి అన్నారు. ఈ సందర్భంగా అప్పలరాజు గూడెం గ్రామ పరిధిలో జరుగుతున్న ఉపాధి కూలీలతో మాట్లాడుతూ గత 13 వారాలుగా ఉపాధి కూలీలకు ఇవ్వాల్సిన డబ్బులు ప్రభుత్వం ఇవ్వకుండా కాలయాపన చేస్తుందని చేసావని పత్రికలకు చూపుతున్నారు తప్ప ఉపాధి కార్మికుల చేతికి డబ్బులు వెళ్ళటం లేదని విమర్శించారు. ఉపాధి హామీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేసి కనీస వేతనం 600 రూపాయలు ఇవ్వాలని 200 రోజులు పని కల్పించాలని పే స్లిప్పులు ఇవ్వాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు రామలక్ష్మి పాల్గొన్నారు.

## కార్మిక చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి

**-ఆశా వర్కర్ సీనియర్ జిల్లా కార్యదర్శి పోచమ్మ**



**టీ. నర్సాపురం, మే6(తెలుగు రాష్ట్రం విలేకరి):**

ఈనెల 20వ తారీకు జరుగుతున్న అఖిలభారత కార్మికుల సమ్మెకు ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ పాల్గొంటుందని యావన్మంది ఆశాలు పాల్గొని చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా టీ. నర్సాపురంలో జరిగిన మేడే జెండావిష్కరణ గావించారు. అనంతరం ఆశ వర్కర్స్ యూనియన్ జాతీయ నాయకురాలు రంజినా నీరుల్లా చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి మురళి సంఘం కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆగిపోయిన ఇంటి నిర్మాణానికి పాస్టర్ లింగంకుంట ఆర్థిక సహాయం



**జంగారెడ్డిగూడెం, మే 6 (తెలుగురాష్ట్రం విలేకరి):**

ఎన్టీఆర్ నగర్ లో నివసిస్తున్న ఓ అందుడుకు డాంగే నగర్ పాస్టర్ శ్రీనివాసరావు ఆర్థిక సహాయం చేసి దాతృత్వాన్ని చాటుకున్నారు. జంగారెడ్డిగూడెం పట్టణంలోని ఎన్టీఆర్ నగర్లో గల సిరిబత్తుల వెంకటేశ్వరరావు అనే నాని పుట్టుకతోనే కళ్ళు కనబడక అంతత్వంతో బాధ పడుతున్నాడు. ఆర్థిక పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్న ఆయన కుటుంబ పరిస్థితి చూసి సామాజిక కార్యకర్త నెలప్రోలు ప్రభాకరరావు నాని ఇంటి నిర్మాణం ఆగిపోవడంతో ఈ విషయాన్ని దాండియానగర్ పాస్టర్ శ్రీనివాస దృష్టికి తేగా ఆయన సానుకూలంగా స్పందించి ముందుకు వచ్చారు. లింగంకుంట శ్రీనివాసరావు, సరోజినీ, వెంకటరావు సహకారంతో మూడు వేల రూపాయలు గృహ నిర్మాణానికి మంగళవారం నాడు సహాయం అందచేశారు. ఈ సందర్భంగా సహకరించిన దాతలకు ఈ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## నదుల అనుసంధానం మోదీ, బాబు లక్ష్యం

**-జలవనరుల మంత్రి నిమ్మల**





**పోలవరం, మే 6(తెలుగురాష్ట్రం విలేకరి):**

నదుల అనుసంధానం మోదీ, చంద్రబాబుల లక్ష్యం అని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. మంగళవారం ఏపి ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు, ఎమ్మెల్యే చిర్రి బాలరాజులతో కలిసి పోలవరం ప్రాజక్టుని ఆయన పరిశీలించారు. పోలవరం ప్రాజెక్టులో ఎగువ కాఫర్ డ్యాం సీపేజీ నివారణకు నిర్మిస్తున్న బట్రస్ డ్యాం, డయాఫ్రం వాల్ నిర్మాణంలో జరుగుతున్న గ్రాబ్ కట్టింగ్ పనులను ఆయన పరిశీలించి సంబంధిత వివరాలను ఇంజనీర్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రాజక్టు కార్యాలయంలో విదేశీ నిపుణుల బృందంతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బట్రస్ డ్యాం, డయాఫ్రంవాల్ నిర్మాణాలు త్వరితగతిని పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని గ్యాప్-1 2. డయాఫ్రంవాల్ డిజైన్లకు త్వరిత గతిన అనుమతులు వచ్చేలా చర్యలు తీసుకోవాలని నిపుణుల బృందాన్ని కోరారు. 2027 నాటికి లక్ష్యం చేరుకుని ప్రాజెక్టు నిర్మాణం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర అభివృద్ధి నదుల అనుసంధానంతోనే సాధ్యమవుతుందని విదేశీ నిపుణుల బృందానికి వివరించారు. ప్రాజెక్టు పూర్తయితే కరువు ప్రాంతాలైన రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాలకు సాగు నీరందీ. సస్యశ్యామలమవుతాయని వివరించారు. ముఖ్యమంత్రి గడిచిన పదినెలలో మూడు సార్లు ప్రాజెక్టుని స్వయంగా పరిశీలించారని, ప్రతి 15 రోజులకు ఒకసారి సచివాలయంలో ప్రాజెక్టు పనుల పురోగతిపై సమీక్షించి పనులను వేగవంతం చేస్తున్నారని తక్కువ కాల వ్యవధిలోనే పనులు వేగవంతం అయ్యాయన్నారు. ఈ సమావేశంలో విదేశీ నిపుణులు రిచర్డ్ డొనెల్లీ, సీన్ హించ్ బెర్గర్, జియాన్ ఫ్రాన్స్కో డి సిక్కో, డేవిడ్ బి పాల్, సిఇ కె. నరసింహమూర్తి, ఇంజనీరింగ్ చీఫ్ ఎం. వెంకటేశ్వరరావు, పిడిఎ కార్యదర్శి ఎం. రాఘురాం, కేంద్ర జలసంఘం అధికారులు సరబ్జిత్ సింగ్ భక్తి, రాకేష్ తేజ, అశ్వనీకుమార్ వర్మ, గౌరవ్ తివారీ, హేమంత్ గౌతమ్, సిఎస్ఎంఆర్ఎస్ అధికారులు మనీష్ గుప్తా, లలిత్ కుమార్సెలంకి, మెగా జిఎం గంగాధర్, ఇఇ శ్రీనివాస్, జనసేన నేత కరాటం రాంబాబు, డిఎస్పీ ఎం వెంకటేశ్వరరావు, బీజేపీ నాయకులు కరిబండి నాగరాజు, బొరగం వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

## దిగాలు పడ్డ రైతన్న పంటలు పండినా.. రేటులేక..





**వి.ఆర్.పురం, మే 6(తెలుగు రాష్ట్రం విలేకరి):**

పంటలుపండినా! మార్కెట్ లో సరైనధరలేక దిగాలు పడ్డ రైతన్న బాధ వర్ణాతీతంగా మారింది. మిర్చి రైతు కష్టపడి పంట పండించినా! ఫలితం దక్కలేదు. రేటు లేక అల్లాడుతున్న రైతన్న బాధఎవరు తీరుస్తారు. రైతుకు నష్టం కలుగకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏదైనా కొత్తమార్గం చూస్తే బాగుంటుందని రైతులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. రైతు వ్యవసాయం మానేస్తే? డబ్బులు ఉండి కూడా వ్యర్ధమే కధా? రైతుని ఆదుకోవాలని రైతుకు గిట్టుబాటు ధరతో పాటు, అత్యాధునిక వ్యవసాయ పరికరాలు అందించాలని, ఉపాధి హామీ పనులకు వ్యవసాయాన్ని అనుసంధానం చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆ దిశగా ఆలోచన చేయాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

తెలుగురాష్ట్రం దినపత్రిక
SPORTS NEWS
https://epaper.teluguraastram.com
అమలాపురం
మే 07,
బుధవారం 2025





# ప్లే-ఆఫ్స్..

- చెన్నై, రాజస్థాన్, సన్‌రైజర్స్ ఔట్..
- టెబుల్ టాప్‌లో ఆర్‌సిబి, పంజాబ్, ముంబై గుజరాత్

ఇండియన్ ప్రిమియర లీగ్(ఐపిఎల్) సీజన్-18 ఉత్కంఠభరితంగా సాగుతోంది. హెూరాహెూరీగా సాగుతున్న ఈ టోర్నీ ప్లే-ఆఫ్స్ రేసు నుంచి తొలుత చెన్నై సూపర్‌కింగ్స్, రాజస్తాన్ ప్లే ఆఫ్స్ రేసు నుంచి వైదొలిగాయి. చెన్నై, సన్‌రైజర్స్ జట్లు ఇంకా 3 మ్యాచులు ఆడాల్సి ఉంది. రాజస్తాన్ 2 మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. 49వ మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ చేతిలో ఓటమితో ఈ సీజన్‌లో సీఎస్‌కే ఖేల్ ఖతమైంది. ఆ జట్టు ఇప్పటివరకు ఆడిన 11 మ్యాచ్‌ల్లో కేవలం రెండే విజయాలు సాధించి, 9 మ్యాచుల్లో ఓటమిపాలైంది. పాయింట్ల పట్టికలో చివరి స్థానంలో ఉంది. రాజస్తాన్ 12 మ్యాచ్‌ల్లో మూడు విజయాలు సాధించి, 9 మ్యాచుల్లో ఓటమిపాలైంది., సన్‌రైజర్స్ 11 మ్యాచ్‌ల్లో కేవలం మూడు విజయాలు, ఒక మ్యాచ్ టైతో ఈ సీజన్ నుంచి వైదొలిగాయి.

### ఆర్‌సిబి టాప్

ఆర్‌సిబి.. ఈ జట్టు ఇప్పటి దాకా ఏ ఐపిఎల్ ఫైనల్ గెలుచుకోలేదు. కానీ 2009, 2016 సంవత్సరాల మధ్యలో మూడు సార్లు రన్నరప్‌గా నిలిచింది. చెప్పుకోదగిన ఆటగాళ్ళున్నా ఇప్పటిదాకా ఒక్కసారి కూడా కప్ గెలవలేదు. కాగా ఈ సంవత్సరం ఆటగాళ్లందరు నిలకడగా రాణిస్తుడటం.. ఆడిన 11 మ్యాచ్‌ల్లో 8 గెలిచి 16 పాయింట్లతో 1వ స్థానంలో ఉంది.

### పంజాబ్ కెప్టెన్ అదుర్స్

పంజాబ్ జట్టును కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ సమర్ధవంతగా నడిపిస్తున్నాడు. 11 మ్యాచ్‌లో 7 గెలిచి, 1 మ్యాచ్ డ్రా చేసుకుని 15 పాయింట్లతో రెండో స్థానంలో ఉంది. జట్టులో ఆటగాళ్లందరు నిలకడగా రాణిస్తుండటంతో ఈ సారి జట్టు ప్లే ఆఫ్స్‌కు ఖచ్చితంగా వెళ్లే అవకాశం ఉంది.

### వరుసగా ఆరో మ్యాచ్‌ల్లో ముంబయి గెలుపు

ఐదుసార్లు ఐపిఎల్ టైటిల్ విజేత ముంబయి ఇండియన్స్ ఈ సీజన్‌లో అంచనాలకు మించి రాణిస్తోంది. ప్రారంభంలో ఆడిన ఐదు మ్యాచుల్లో కేవలం ఒక మ్యాచ్‌లో గెలిచి నాలుగు మ్యాచుల్లో ఓడిన ముంబయి.. పాయింట్ల పట్టికలో అట్టడుగు స్థానంలో నిలిచింది. కానీ ఆ తర్వాత జరిగిన ఆరు మ్యాచుల్లోనూ నెగ్గి పాయింట్ల పట్టికలో మూడో స్థానంలో నిలిచి ప్లే-ఆఫ్స్‌కు చేరువైంది. 11 మ్యాచ్‌ల్లో 7 గెలిచి 14 పాయింట్లతో ఉంది.

### గుజరాత్ రెండోసారి సాధించేనా..

గుజరాత్ టైటాన్స్ తన ఖాతాలో మరో కప్పు కోసం గట్టి ప్రయత్నాలే చేస్తోంది. ప్రస్తుతం గుజరాత్ టైటాన్స్ ఖాతాలో 14 పాయింట్స్‌తో రెండో స్థానంలో ఉంది. మరో రెండు విజయాలు సాధిస్తే.. అధికారికంగా ప్లేఆఫ్స్‌కు చేరుకుంటుంది. ఇప్పుడు గుజరాత్ ఫామ్ చూస్తే ఇదేమంత పెద్ద కష్టం కాకపోవచ్చు. అలాగే ఈ జట్టును ంచి అత్యధిక పరుగులు సాయిసుదర్శన్ 504 పరుగులు, అత్యధిక వికెట్లు ప్రసిద్ధ్ కృష్ణ 19 వికెట్లతో టాప్‌లోఉన్నారు.

### ఢిల్లీ రాణించేనా

ఐపిఎల్ ప్రారంభం నుండి అత్యధిక సార్లు తొలుత ఎలిమినేట్ అయిన జట్టుగా ఢిల్లీ క్యాపిటల్స్ ఉంది. ఈ ఫ్రాంచైజీ అత్యధికంగా మూడు సీజన్లలో అన్ని జట్లకంటే ముందే ప్లే ఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించింది. ఈ సారి కెప్టెన్ అక్షర్ పటేల్ జట్టును సమర్ధవంతగా నడిపిస్తూన్నాడు. ఆడిన 11 మ్యాచ్‌ల్లో 6 గెలిచి, ఒక మ్యాచ్ టైతో 13 పాయిట్లతో 5వ స్థానంలో ఉంది.

### కోల్‌కత్త కష్టమేశా

%డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన కోల్‌కతా నైట్‌రైడర్స్ భవితవ్యం తేలాలంటే మాత్రమే మరికొద్ది రోజులు ఎదురు చూడాల్సిందే. కోల్‌కతా ఆడిన 11 మ్యాచ్‌లో 5 గెలిచి, ఒక మ్యాచ్‌ను డ్రా అవ్వడంతో 11 పాయింట్లతో 7వ స్థానంలో ఉంది.

### లక్నోకు భారంగా కెప్టెన్ పంత్

లక్నో కెప్టెన్ పంత్ 18వ సీజన్‌లో నిరాశపరుస్తున్నాడు. కెప్టెన్‌గా ఫర్వాలేదనిపిస్తున్నా.. బ్యాటింగ్‌లో మాత్రం దారుణంగా విఫలమవుతున్నాడు. 11 మ్యాచుల్లో 116 రన్స్ కొట్టాడంతే. దాంతో, అతడి ఫామ్ ప్రభావం లక్నో సూపర్ జెయింట్స్‌ను కలవరపెడుతోంది. ఈ డాషింగ్ బ్యాటర్ వైఫల్యం లక్నో ప్లే ఆఫ్స్ అవకాశాల్ని సంక్లిష్టం చేస్తోంది. కాగా లక్నో 11 మ్యాచులో 5 గెలిచి ఒడి 10 పాయింట్లలతో 8వ స్థానంలో ఉంది.



### మూడు క్యాచ్‌లు వదిలేసిన గుజరాత్ ఫీల్డర్లు..

# పవర్ ప్లేలో ముంబై స్కోర్..!



వాంఖడేలో గుజరాత్ టైటాన్స్ బౌలర్లు చెలరేగుతున్నా.. ఫీల్డింగ్‌లో మాత్రం నిరాశపరుస్తున్నారు. పవర్ ప్లేలోనే ఏకంగా మూడు క్యాచ్‌లు వదిలేశారు. దాంతో, ముంబై పవర్ ప్లేలో2 వికెట్ల నష్టానికి 56 పరుగులు చేసింది. విల్ జాక్స్(30 నాటౌట్), సూర్యకుమార్ యాదవ్(16 నాటౌట్)లు క్రీజులో ఉన్నారు. టాస్ ఓడిన ముంబైకి సిరాజ్ ఆదిలోనే షాకిచ్చాడు. ఫామ్‌లో ఉన్న ఓపెనర్ రియాన్ రికెల్టన్(2)ను సిరాజ్ ఔట్ చేశాడు. అయితే..ఆ తర్వాత బంతికే విల్ జాక్స్(30) ఇచ్చిన సులువైన క్యాచ్‌ను సుదర్శన్ నేలపాలు చేశాడు. లైఫ్ లభించడంతో జాక్స్ బౌండరీలతో రెచ్చిపోయాడు. అర్షద్ ఖాన్ బౌలింగ్‌లో మూడేసీ ఫోర్లతో అలరించాడు. అయితే.. కాసేపటికే అర్షద్ ఓవర్లో పెద్ద షాట్ ఆడే క్రమంలో ప్రసిధ్ చేతికి చిక్కాడు హిట్‌మ్యాన్. దాంతో 26 వద్ద ముంబై రెండో వికెట్ పడింది. మరో ఎండ్‌లో ధాటిగా ఆడుతున్న సూరయకుమార్ యాదవ్(16) ఇచ్చిన క్యాచ్‌ను సాయి కిశోర్ అందుకోలేకపోయాడు. ఇక పవర్ ప్లే చివరి ఓవర్లో జాక్స్ లెగ్‌సైడ్ గాల్లోకి లేపిన బంతిని సిరాజ్ ఒడిసిపట్టుకోలేకపోయాడు.

# యువ స్పిన్నర్‌కు గాయం..

## సన్‌రైజర్స్ స్క్వాడ్‌లో విదర్భ ఆల్‌రౌండర్




ఐపీఎల్ 18వ సీజన్‌లో అన్నిజట్లకు గాయాల బెడద తప్పడం లేదు. ఇప్పటికే చెన్నై, ముంబై, గుజరాత్ కీలక ఆటగాళ్ల సేవల్ని కోల్పోయాయి. తాజాగా సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ఆడుతున్న యువస్పిన్నర్ స్మరన్ రవిచంద్రన్ సైతం గాయంతో టోర్నీ నుంచి నిష్క్రమించాడు. దాంతో, అతడి స్థానాన్ని హర్ష్ దూబేతో భర్తీ చేసింది హైదరాబాద్ యాజమాన్యం. ఈ విషయాన్ని ఆరెంజ్ ఆర్మీ సోమవారం వెల్లడించింది. టాటా ఐపీఎల్ 18వ సీజన్ మిగతా మ్యాచ్‌లకు సన్‌రైజర్స్ స్పిన్నర్ స్మరణ్ రవిచంద్రన్ దూరమయ్యాడు. అతడి స్థానంలో విదర్భ స్పిన్ సంచలనం హర్ష్ దూబేతో ఫ్రాంచైజీ ఒప్పందం చేసుకుంది. దేశవాళీలో మెరుగైన ప్రదర్శన చేసిన అతడు 16 టీ20లు, 20 లిస్ట్ ఏ మ్యాచ్‌లు, 18 ఫస్ట్ క్లాస్ మ్యాచుల్లో కలిపి 121 వికెట్లు పడగొట్టాడు. ఈ లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్‌కు హైదరాబాద్ రూ.30లక్షలు చెల్లించనుంది.

# ఆస్కార్ తీన్‌మార్

## మియామి గ్రాండ్ ప్రీ టైటిల్ సొంతం

మయామీ (యుఎస్ఏ) : ఆస్ట్రేలియన్ ఎఫ్1 డ్రైవర్ ఆస్కార్ పియాస్ట్రి హ్యాట్రిక్ కొట్టాడు. 2025 ఎఫ్1 సీజన్ తొలి ఆరు రేసుల్లోనే వరుసగా మూడో విజయం, ఓవరాల్‌గా నాల్గో విజయం నమోదు చేశాడు. ఆదివారం ఫ్లోరిడాలోని మయామి గార్డెన్స్ అంతర్జాతీయ రేసు ట్రాక్‌పై జరిగిన ఫైనల్లో ఆస్కార్ పియాస్ట్రి అదరగొట్టాడు. సవాల్‌తో కూడిన 57 ల్యాప్‌ల మమామీ ట్రాక్‌ను 1.28.51.587 (ఒక గంట 28 నిమిషాల 51 సెకండ్ల, 587 మిల్లీ సెకండ్ల)లో పూర్తి చేసిన మెక్‌లారెన్ డ్రైవర్ ఆస్కార్ పియాస్ట్రి చాంపియన్‌గా నిలిచాడు. మెక్‌లారెన్‌కే చెందిన మరో డ్రైవర్ ల్యాండో నోరిస్ రెండో స్థానంలో నిలిచాడు. పియాస్ట్రి కంటే 4.630 సెకండ్ల తర్వాత రేసు ముగించిన నోరిస్ మరోసారి సహచర డ్రైవర్ తర్వాతి స్థానానికి పరిమితం అయ్యాడు. జార్జ్ రసెల్, మాక్స్ వెర్‌స్టాపెన్, అలెక్స్



ఆల్బన్‌లు టాప్-5లో నిలిచాడు. ఆస్కార్ పియాస్ట్రి 25 పాయింట్లు ఖాతాలో వేసుకోగా.. ల్యాండో నోరిస్ 18 పాయింట్లు, రసెల్ 15, వెర్‌స్టాపెన్ 12, ఆల్బన్ 10 పాయింట్లు దక్కించుకున్నారు. సీజన్లో ఓవరాల్‌గా నాల్గో రేసు గెలిచిన ఆస్కార్ పియాస్ట్రి డ్రైవర్ చాంపియన్‌షిప్‌లో 16 పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు.

ఆస్ట్రేలియన్ గ్రాండ్ ప్రీతో మొదలైన ఆస్కార్ పియాస్ట్రి జోరు.. మయామీలోనూ కొనసాగింది. బహ్రెయిన్ గ్రాండ్ ప్రీ, సౌదీ అరేబియా గ్రాండ్ ప్రీ టైటిళ్లను సాధించిన ఆస్కార్.. మయామీ గ్రాండ్ ప్రీతో హ్యాట్రిక్ పూర్తి చేశాడు. ఎఫ్1 చరిత్రలో సీజన్ తొలి ఆరు రేసుల్లో నాలుగింట విజయాలు సాధించిన డ్రైవర్‌గా మైకా హక్కినెన్ (1998) తర్వాతి స్థానంలో ఆస్కార్ పియాస్ట్రి నిలిచాడు. వరుసగా మూడు రేసులు గెలుపొందిన ఆస్ట్రేలియన్ డ్రైవర్‌గా ఆలన్ జోన్స్, జాక్ బ్రాబమ్ సరసన ఆస్కార్ పియాస్ట్రి నిలిచాడు. వెర్‌స్టాపెన్ పోల్ పొజిషన్‌తో రేసును మొదలెట్టినా.. ఆస్కార్ పియాస్ట్రి పేస్‌ను ఎవరూ అందుకోలేకపోయారు. ఆరంభం నుంచీ ముందంజ వేసిన ఆస్కార్ స్పష్టమైన వ్యత్యాసంతో చాంపియన్‌గా అవతరించాడు.

# అందుకే కెప్టెన్సీ వదులుకున్నా.. ఆర్సీబి బోల్డ్ డైరీస్‌లో కోహ్లీ !

ఐపీఎల్ 18వ ఎడిషన్‌లో చెలరేగి ఆడుతున్న విరాట్ కోహ్లీ అప్పుడప్పుడు తన కెరియర్ గురించిన పలు విషయాల్ని అభిమానులతో పంచుకుంటున్నాడు. తాజాగా ఆర్సీబీ 'బోల్డ్ డైరీస్'లో మాట్లాడుతూ విరాట్ ఆసక్తికర సంగతులు చెప్పాడు. తాను టీమిండియా కెప్టెన్సీతో పాటు బెంగళూరు సారథిగా వైదొలగడానికి కారణాలను వెల్లడించాడు. 'భారత జట్టుకు కెప్టెన్‌గా నాపై ఒత్తిడి ఉండేది. జట్టు ప్రదర్శనకు బాధ్యత తీసుకోవాల్సి ఉంటుంది. అయినా సరే కొన్నిసార్లు విమర్శలు తప్పేవి కావు. దాంతో, ఇక నావల్ల కాదనిపించింది. 2016 -19 మధ్య నా కెరియర్ ఉన్నతంగా సాగింది. అయితే.. ఆ తర్వాత ఫామ్ లేమితో పాటు జట్టు నిరాశజనక ప్రదర్శన కూడా నేను ఒక నిర్ణయానికి వచ్చేలా చేశాయి. పైగా నేను సంతోషంగా ఉంటూ ఆటను ఆస్వాదించాలనుకున్నా. ప్రశాంతంగా ఉంటూ జట్టులో సభ్యుడిగా కొనసాగాలి అనుకున్నా. అందుకే సారథిగా తప్పుకున్నాను. ఐపీఎల్ 16వ సీజన్‌లో ఆర్సీబీ కెప్టెన్‌గానూ వైదొలిగా' అని కోహ్లీ వెల్లడించాడు.



### గంగూలీ తరహాలో

అండర్ -19 వరల్డ్ కప్ హీరోగా టీమిండియాకు ఎంపికైన విరాట్.. అనతికాలంలోనే జట్టులో కీలక ఆటగాడిగా ఎదిగాడు. మహేంద్ర సింగ్ ధోనీ నుంచి పగ్గాలు అందుకున్న ఈ రన్‌మెషీన్.. సౌరవ్ గంగూలీ(%వాశీబతీుఱజ +ఖఅస్త్రబశ్రీఎ%) తరహాలోనే టీమిండియాకు దూకుడు నేర్పాడు. విరాట్ కెప్టెన్సీలోనే భారత్ టెస్టుల్లో అగ్రస్థానానికి దూసుకెళ్లింది. అంతేకాదు ఐసీసీ తొలిసారి నిర్వహించిన ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్(%ఔఱజ%) ఫైనల్లో ఆడింది. 2013 నుంచి 2022 వరకూ 213 మ్యాచుల్లో కోహ్లీ టీమిండియాకు నాయకత్వం వహించాడు. 2011 నుంచి 2023 వరకూ..143 మ్యాచుల్లో ఆర్సీబీకి కెప్టెన్‌గా ఉన్నాడు. విరాట్ నేతృత్వంలో బెంగళూరు 2014, 2016లో ఫైనల్‌కు చేరింది. కానీ, ఆఖరి మెట్టుపై తడబడి కప్పు చేజార్చుకుంది. అయితే.. ఆరంభ సీజన్ నుంచి ఊరిస్తున్న ఐపీఎల్ టైటిల్‌ను ముద్దాడేందుకు ఆర్సీబీ ఈసారి సర్వశక్తులు ఒడ్డుతోంది. టాపార్డర్‌లో విరాట్, పడిక్కల్, కెప్టెన్ పటిదార్‌లు దంచేస్తుంటే.. బౌలింగ్‌లో హేజిల్‌వుడ్, భువనేశ్వర్, కృనాల్ పాండ్యాలు ప్రత్యర్థిని వణికిస్తున్నారు. దాంతో, 11 మ్యాచుల్లో 8 విజయాలతో ఆర్సీబీ పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో కొనసాగుతోంది. ప్లే ఆఫ్స్ రేసులో అందరికంటే ముందున్న బెంగళూరు ఈసారి ట్రోఫీతో మురిసిపోవాలని అనుకుంటోంది. అదే జరిగితే.. సుదీర్ఘ నిరీక్షణకు తెరపడినట్టే.



తెలుగురాష్ట్రం దినపత్రిక

# పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్‌కి పిచ్చెక్కించే న్యూస్..

## క్రేజీ అప్‌డేట్ ఇచ్చిన చిత్ర బృందం



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ రాజకీయాలలోకి వచ్చాక సినిమాలు చేయడం తగ్గించారు. కొత్త ప్రాజెక్టులకి సైన్ చేయడం లేదు. గతంలో కమిటైన సినిమాలు పూర్తి చేసే పనిలో పడ్డారు.పవన్ గత కొద్ది రోజులుగా నటిస్తున్న హరిహర వీరమల్లు చిత్రం వాయిదాల మీద వాయిదా పడుతుంది. ఈ చిత్రం పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా రూపొందుతుంది. ఈ సినిమా సెట్స్ మీదకు వెళ్లి దాదాపు ఐదేళ్లు అవుతుంది. . రాజకీయాల్లో బిజీగా మారిన పవన్ తన సినిమా ప్రాజెక్టులకు డేట్స్ కేటాయించలేకపోయాడు. అయినప్పటికీ, చేతిలో ఉన్న మూడు సినిమాలను పరిస్థితుల్లోనైనా ఆగస్టు లోగా పూర్తిచేస్తానని నిర్మాతలకు మాటిచ్చినట్టు సమాచారం.తాజాగా పవన్ కళ్యాణ్ హరిహర వీరమల్లు చిత్రాన్ని పూర్తి చేశారు. పవన్ కెరీర్‌లో తొలిసారిగా పాన్ ఇండియా లెవెల్‌లో తెరకెక్కిన ఈ చిత్రం ఎట్టకేలకి షఉటింగ్ చివరకు పూర్తయింది. చివరి రెండు రోజుల చిత్రీకరణకు పవన్ కళ్యాణ్ హాజరయ్యారు. దీనిపై చిత్రబృందం అధికారిక ప్రకటన విడుదల చేసింది. సెట్లో పవన్ కళ్యాణ్‌తో టెక్నికల్ టీం సభ్యులు దిగిన ఫోటో సోషల్ మీడియాలో షేర్ చేస్తూ.. హరిహర వీరమల్లు చిత్రీకరణ ముగిసిందని, రానున్న రోజులలో మూవీ అప్‌డేట్స్ వరుసగా రానున్నాయి అంటూ మేకర్స్ ప్రకటించారు . దీంతో అభిమానులు పండగ చేసుకుంటున్నారు. ఎన్నో రోజులుగా ఎదురు చేస్తున్న క్షణం వచ్చేసిందని ఖుషీ అవుతున్నారు.ఈ సినిమాకి సంబంధించిన పోస్ట్ ప్రొడక్షన్ పనులు త్వరగా ముగించి వీలైనంత త్వరగా సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. మే 30 లేదా జూన్ రెండో వారంలో ఈ సినిమా థియేటర్లకు వచ్చే అవకాశముందని ఫిలింనగర్ టాక్. ఇక త్వరలో ట్రైలర్ కూడా విడుదల చేయనున్నారు. ట్రైలర్ రిలీజ్ సందర్భంగా సినిమా విడుదల తేదీని అధికారికంగా వెల్లడించనున్నారు.జ్యోతి కృష్ణ, క్రిష్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని మెగా సూర్య ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఏ.ఎం. రత్నం నిర్మించారు. నిధి అగర్వాల్, బాబీ డియోల్, నోరా ఫతేహి కీలక పాత్రల్లో కనిపించనున్నారు.

# రజినీకాంత్ 'కూలీ' రిలీజ్ డేట్ ప్రకటన




సూపర్ స్టార్ రజినీకాంత ఫ్యాన్స్ కు అదిరిపోయే న్యూస్ డిక్లేర్ అయింది. రజినీకాంత్, లోకేష్ కనగరాజ డైరెక్షన్లో వస్తున్న లేటెస్ట్ మూవీ "కూలీ"ఈ మూవీ ఆగస్టు 14, 2025న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్నట్టు చిత్ర నిర్మాణ సంస్థ సన్ పిక్చర్స్మంగళవారం అధికారికంగా ప్రకటించింది. లోకేష్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ యాక్షన్ థ్రిల్లర్‌లో రజినీకాంత్ గోల్డ్ స్మగ్లర్ పాత్రలో కనిపించనున్నారు. చిత్రంలో అక్కినేని నాగార్జున, ఉపేంద్ర, సత్యరాజ్, శ్రుతి హాసన్, సౌబిన్ షాహిర్ వంటి నటీనటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. అనిరుధ్ రవిచందర్ సంగీతం సమకూరుస్తున్నారు.గత మార్చి14న లోకేష్ కనగరాజ్ పుట్టినరోజు సందర్భంగా కూలీ టీజర్ విడుదల కాగా.. ఈ టీజర్ అభిమానుల్లో భారీ అంచనాలను రేకెత్తించింది. అయితే, ఈ చిత్రం విడుదల రోజే ఎన్టీఆర్హృతిక్ రోషన్ నటించిన 'వార్ 2'తో కూడా రిలీజ్ కానుండటం వలన బాక్సాఫీస్ వద్ద ఈ రెండు చిత్రాలకు గట్టి పోటీ ఉండనుందని సినీ విశ్లేషకులు చెబుతున్నారు. మరోవైపు ఈ ప్రకటన వెలువడిన తరువాత తలైవా ఫ్యాన్స్ మాత్రం "కూలీ" ఫీవర్ లో పడిపోయి, సంబరాలు చేసుకుంటున్నారు. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఈ వార్త ట్రెండింగ్ లో ఉంది.

# పుకార్లకు చెక్ పెట్టిన సుహాస్..

## ఆ విషయంపై క్లారిటీ ఇస్తూ షాకింగ్ ట్వీట్



టాలీవుడ్ యంగ్ హీరో సుహాస్ కోలీవుడ్ నటుడు సూరికాంబినేషన్‌లో రాబోతున్న లేటెస్ట్ మూవీ 'మండాడి' దీనిని కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ వెట్రిమారన్ తెరకెక్కిస్తున్నారు.ఈ సినిమా ఆర్ఎస్ ఇన్ఫోటైన్‌మెంట్‌లో 16వ ప్రాజెక్ట్‌గా రాబోతుండగా.. ఎల్‌రెడ్ కుమార్ నిర్మిస్తున్నారు. ఇందులో మహిమా నంబియార్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. సత్యరాజ్, రవీంద్ర విజయ్, అచ్యుత్ కుమార్, సచ్చనా నమిదాస్ వంటి వారు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ ఉత్కంఠభరితమైన స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ మూవీకి జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు.అయితే ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్ ఇటీవల విడుదలై అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. ఇక ఇందులో సుహాస్, సూరి గుబురు గడ్డం జుట్టుతో వైల్డ్ లుక్‌లో కనిపించారు. అయితే ఇందులో సుహాస్ హీరోగా నటిస్తున్నట్లు వార్తలు వైరల్ అవుతున్నాయి. ఈ సినిమాతోనే ఆయన కోలీవుడ్ ఇండస్ట్రీకి పరిచయం కాబోతున్నట్లు పలు పుకార్లు షికారు చేస్తున్నాయి. తాజాగా, ఈ విషయంపై సుహాస్ ట్విట్టర్ ద్వారా స్పందించాడు. "హలో గాయ్స్ నేను అందరికీ ఓ విషయం గురించి క్లారిటీ ఇవ్వాలనుకుంటున్నాను. నా రాబోయే తమిళ చిత్రం మండాడిలో నేను హీరోగా నటించడం లేదు. ఇది తెలుగులో కూడా విడుదల అవుతుంది. అన్ని ఊహాగానాల పుకార్లకు భిన్నంగా, నేను విలన్ పాత్రను మాత్రమే పోషిస్తున్నాను. సూరి అన్నా కథానాయకుడిగా ఉంటారు" అని రాసుకొచ్చాడు.

## అలాంటివి నేను ఎంకరేజ్ చేయను..

# సమంత కామెంట్స్ వైరల్..



సమంత కొన్నాళ్లుగా సినిమాలకు దూరమైన సంగతి తెలిసిందే. ప్రస్తుతం హెల్త్ చూసుకుంటూ, బిజినెస్ లతో బిజీగా ఉంది. అయితే సమంత నిర్మాతగా శుభం అనే సినిమాతో మే 9న రానుంది.నేడు ఈ సినిమా ప్రమోషన్స్ లో భాగంగా సమంత మీడియాతో మాట్లాడింది. అయితే సమంత ఓ విషయం పై స్పందించింది.ఓ మూడేళ్ళ క్రితం బాపట్ల జిల్లా ఆలపాడు గ్రామంలో తెనాలి సందీప్ అనే ఓ అభిమాని సమంతకు గుడి కట్టాడు. ఇటీవల సమంత పుట్టిన రోజు నాడు ఆ పాత విగ్రహాన్ని పక్కన పెట్టి సమంత కొత్త విగ్రహాన్ని ఆ గుడిలో పెట్టాడు. పలు సేవా కార్యక్రమాలు నిర్వహించాడు. దీంతో ఈ వార్త వైరల్ గా మారింది. నేడు మీడియా దీనిపై సమంతను మీకు ఎలా అనిపిస్తుంది అని ప్రశ్నించింది.సమంత దీనికి సమాధానమిస్తూ.. ఓ అభిమాని నా కోసం గుడి కట్టారని తెలిసి ఆశ్చర్యపోయాను. నా మీద ఇంత ప్రేమ చూపిస్తున్నారా అని అనుకున్నా. ఏం చెప్పాలో కూడా నాకు అర్థం కావడం లేదు. అది అతని ప్రేమను చూపించే తీరు అని అనిపించింది. కానీ ఇలా నాకు గుళ్లు కట్టి, నాకు పూజలు చేసే పద్దతిని మాత్రం నేను ఎంకరేజ్ చేయను అని చెప్పింది.

# భారీ యాక్షన్ సీక్వెన్స్‌తో ప్రారంభం కానున్న 'ది ప్యారడైజ్' షఉటింగ్



టాలీవుడ్ నటుడు నాని ప్రముఖ దర్శకుడు శ్రీకాంత్ ఒడెలాతో ప్యారడైజ్‌తో రెండవసారి జతకట్టారు. ఈ చిత్రం యొక్క ప్రకటన వీడియో సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది.ఇది చలన చిత్రం యొక్క నేపథ్యం మరియు స్కేల్ గురించి ఉత్సుకతను రేకెత్తిస్తుంది. సుమారు 150 కోట్ల బడ్జెట్‌తో ది ప్యారడైజ్ రూపొందుతున్నట్లు సమాచారం. ప్రీ ప్రొడక్షన్ వర్క్స్ చివరి దశలో ఉన్నాయి మరియు ఈ చిత్రం త్వరలో సెట్స్ పైకి వెళ్తుంది. నాని కెరీర్‌లో ఖరీదైనది మరియు నాన్ టైర్ 1 స్టార్ చిత్రానికి అతిపెద్దది అని వాగ్దానం చేసే చిత్రం ఇది అని టాక్.ఈ చిత్రంపై అంచనాలు పెరుగుతున్నాయి మరియు ఇప్పటికే ప్రీ లుక్, రా స్టేట్‌మెంట్ భారీ హైప్ ని క్రియేట్ చేసింది. తాజాగా ఇప్పుడు లేటెస్ట్ రిపోర్ట్స్ ప్రకారం, ఈ సినిమా యొక్క రెగ్యులర్ షఉట్ మే 18న హైదరాబాద్‌లో ప్రారంభమవుతుంది. స్పష్టంగా, దర్శకుడు శ్రీకాంత్ ఒడెలా మొదటి షెడ్యూల్‌లో గ్రాండ్ యాక్షన్ సీక్వెన్స్‌ను ప్లాన్ చేశారు. ఈ షెడ్యూల్ కోసం 80ల హైదరాబాద్‌ను వర్ణించే భారీ సెట్‌ను నిర్మిస్తున్నారు అని సమాచారం. ఈ చిత్రానికి సంగీతాన్ని అనిరుద్ రవిచందర్ ట్యూన్ చేశారు. ఈ చిత్రాన్ని ఎస్ఎల్వి సినిమాస్ బ్యానర్ ఆధ్వర్యంలో సుధాకర్ చెరుకురి నిర్మిస్తున్నారు. ఈ చిత్రం 27 మార్చి 2026న విడుదల కానుంది.

## తల్లిదండ్రులు కాబోతున్న

# వరుణ్ తేజ్ లావణ్య త్రిపాఠి దంపతులు





మెగా హీరో వరుణ్ తేజ్, హీరోయిన్ లావణ్య త్రిపాఠి దంపతులు త్వరలోనే తల్లిదండ్రులు కాబోతున్నారు. ఈ క్రమంలో దంపతులు.. ఈ శుభవార్తను సోషల్ మీడియా వేదికగా అభిమానులతో పంచుకున్నారు. ఓ క్యూట్ ఫొటో కూడా పెట్టారు. " జీవితంలో అత్యంత అందమైన పాత్ర పోషించనున్నాను. కమింగ్ సూన్ " అని వరుణ్ తేజ్ క్యాప్షన్ పెట్టారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతుండగా సినీ ప్రముఖులు ఈ జంటకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. సమంత, రకుల్ ప్రీత్ సింగ్, అల్లు స్నేహా కంగ్రాట్స్ అంటూ రిప్లయిలు ఇచ్చారు. 2017లో 'మిస్టర్' సినిమా కోసం వరుణ్ %-% లావణ్య తొలిసారి కలిసి నటించారు. అప్పుడే ఇద్దరూ మంచి స్నేహితులయ్యారు. ఆ మరుసటి ఏడాది వచ్చిన 'అంతరిక్షం'లోనూ ఈ జంట ప్రేక్షకులను మెప్పించింది. 2023 నవంబర్ 1న ఇటలీలోని టస్కానీ వేదికగా వీరిద్దరూ వివాహబంధంతో ఒక్కటయ్యారు. ఇటీవల లావణ్య త్రిపాఠి 'సతీ లీలావతి' లో నటించారు.

TELUGU RASTRAM . Printed, Published and Owned by A.RAJASEKHAR. Printed at Ajay Sri Printers, D.No. 4/151, Aithabathulavari centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P Published at D.No. 4-151, Aithabathulavari Centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P. Editor: A.RAJASEKHAR, . RNI NO. APTEL/2016/66202, email: telugurastram2016@gmail.com, Phone No. 8074368339